మీ గళం..మా కళం...

# నమస్తే హైదరాబాద్

NAMASTHE HYDERABAD

తెలుగు దిన పత్రిక

RNI No: APTEL/2012/45237

| రంగారెడ్డి | బుధవారం | 24-09-2025 | సంపుటి : 14 | సంచిక :109 | పేజీలు :8 | వెల : 3 రూ |
|---|---|---|---|---|---|---|
| RangaReddy | Wednesday | 24-09-2025 | Volume :14 | Issue:109 | Pages:8 | Cost : 3 |

విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ
విశేష ప్రజాధరణ పొందుతున్న
నమస్తే హైదరాబాద్
తెలుగు దిన పత్రికకు
తెలంగాణ రాష్ట్రంలోని అన్ని
జిల్లా, మండల కేంద్రాలలో
విలేకరులు కావలెను.

సీనియర్‌లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం
Ph: 9912580066

## కాంగ్రెస్ ప్రజలపై
## పన్నుల భారం మోపింది:



విజయవాడ, సెప్టెంబర్ 23 (నమస్తే హైదరాబాద్) విజయవాడ ఇంద్రకీలాద్రి దుర్గా మల్లేశ్వరస్వామి )ని బీజేపీ మెదక్ ఎంపీ రఘునందన్‌రావు ఇవాళ(మంగళవారం) దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అధికారులు తీర్థప్రసాదాలను అందజేశారు. అనంతరం మీడియాతో ఎంపీ రఘునందన్‌రావు మాట్లాడారు. అమ్మవారి ఆలయంలో దర్శన ఏర్పాట్లు చాలా బాగున్నాయని వివరించారు. దసరా ఏర్పాట్లు బాగా చేసిన కలెక్టర్, ఆలయ సిబ్బందికి అభినందనలు తెలిపారు. ఏపీ ప్రభుత్వం ఆలయ కమిటీలు ఇంకా వేసినట్లు లేదని, త్వరలో వేస్తారని ఆశిస్తున్నానని పేర్కొన్నారు ఎంపీ రఘునందన్‌రావు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ 2025లో దసరా, దీపావళి పండుగలను జీఎస్టీ రూపంలో ముందుగానే తీసుకువచ్చారని ఉద్ఘాటించారు. కొంతమంది తెలివి లేని వాళ్లు జీఎస్టీ గురించి ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. వాళ్లందరికీ మంచి బుద్ధి ప్రసాదించాలని అమ్మవారిని కోరుకున్నానని తెలిపారు. జీఎస్టీ రూపంలో గతంలో ప్రజలపై విపరీతమైన భారాలు వేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని మండిపడ్డారు. గతంలో కాఫీ మీద కూడా జీఎస్టీ 28 శాతం ఉండేదని గుర్తుచేశారు. దేశ ప్రజల కోసం పనిచేస్తున్న ప్రధానమంత్రి నరేంద్రమోదీకి నిండు నూరేళ్లు ఆయుష్షు ఇవ్వాలని అమ్మవారిని కోరుకున్నానని పేర్కొన్నారు. 4 స్లాబులుగా ఉండే జీఎస్టీని 2 శ్లాబులుగా చేసిన ఘనత ప్రధానమంత్రి నరేంద్ర మోదీకే దక్కుతుందని ఎంపీ రఘునందన్‌రావు పేర్కొన్నారు.

# గద్దెల ప్రాంగణానికి కొత్త శోభ..
## మేడారం అభివృద్ధి ప్రణాళిక ఆవిష్కరణ



హైదరాబాద్, సెప్టెంబర్ 23 (నమస్తే హైదరాబాద్) మేడారం సమ్మక్క – సారలమ్మ అమ్మవార్ల గద్దెల ప్రాంగణ నిర్మాణాన్ని రూ.236 కోట్ల ఖర్చుతో ఏర్పాటు చేస్తున్నామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ఆదివాసీ గిరిజన జాతర మేడారం సమ్మక్క – సారలమ్మ గద్దెలు, ప్రాంగణ పునరుద్ధరణకు సంబంధించిన ప్రణాళిక నమూనాను ముఖ్యమంత్రి ఇవాళ(మంగళవారం) విడుదల చేశారు. వంద రోజుల్లోగా నిర్మాణ పనులు పూర్తి చేస్తామని, మహాజాతరలోపు అందుబాటులోకి తెస్తామని తెలిపారు. ఇందుకోసం రూ.236 కోట్లు ఖర్చుతో.. ఒకేసారి 10,000 మంది భక్తులు దర్శించుకునేలా నిర్మాణం చేపట్టనున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలకు పెద్ద పీట వేస్తూ ఇలవేల్పులు సమ్మక్క, సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజుల గద్దెలు ఉన్న ప్రాంగణాన్ని లక్షలాది భక్తులు దర్శించుకునేందుకు వీలుగా మేడారంలో భారీ ఎత్తున అభివృద్ధి పనులకు సంబంధించిన ప్రణాళికను మేడారంలో ప్రజల సమక్షంలో విడుదల చేశారు ముఖ్యమంత్రి. 2026 జనవరి 28వ తేదీన సమ్మక్క – సారలమ్మ జాతర ప్రారంభమవుతున్న నేపథ్యంలో ఆలయ ప్రాంగణాన్ని శాశ్వత ప్రాతిపదికన అభివృద్ధి – కార్యాచరణ ప్రణాళికపై ఆలయ పూజారులు, ఆదివాసీ సంఘాలు, గిరిజన ప్రాంత ప్రజాప్రతినిధులతో మేడారంలో ఉన్నతస్థాయి సమావేశంలో సమీక్షించారు ముఖ్యమంత్రి. అనంతరం జరిగిన సభలో సమ్మక్క, సారలమ్మ గద్దెల అభివృద్ధి, ప్రాంగణ పునర్నిర్మాణ ప్రణాళిక నమూనాను ఆవిష్కరించారు. డిసెంబర్ నెలాఖరు నాటికి పనులు పూర్తయ్యేలా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కార్యాచరణ సిద్ధం చేశారు.

## సింగరేణి గ్రాస్ ప్రాఫిట్‌లో కార్మికుల వాటా ఇవ్వాలి...

- సంస్థ దివాలా తీయడానికి కాంగ్రెస్సే కారణం
-పెద్దపల్లి, మంచిర్యాలలో కాంగ్రెస్ గూండాయిజం పెరిగింది
-సమయం, అవసరాన్నిబట్టి జాగృతిని రాజకీయ పార్టీగా ప్రకటిస్తం
-శ్రీరాంపూర్‌లో జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత



మంచిర్యాల,సెప్టెంబర్ 23 (నమస్తే హైదరాబాద్) సింగరేణి లాభాల వాటాను కార్మికులకు మొత్తం గ్రాస్ ప్రాఫిట్‌పై ఇవ్వాల్సిందని, సంస్థకు వచ్చిన లాభాల్లో కార్మికుల వాటా ముందుగా పక్కకు పెట్టి తరువాత అభివృద్ధి కార్యక్రమాలకు కేటాయించాల్సిందని ఎమ్మెల్సీ, జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. ఆనాటి ఆంధ్ర వలస పాలనలో మన యువతకు ఉద్యోగాలు అంటే కేవలం బొగ్గు బాయిలే ఉండేవని, ఇక్కడి ప్రజలకు బతుకుదెరువును చూపిన సిరులవేణి సింగరేణికి ప్రభుత్వం దాదాపు రూ. 42వేల కోట్లు బకాయిలు పెట్టి ఎలా దివాలా తీయిస్తుందో కార్మికులు అర్థం చేసుకోవాలని కవిత అన్నారు. మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ప్రగతి స్టేడియంలో మంగళవారం సాయంత్రం జాగృతి ఆధ్వర్యంలో నిర్వహించతలపెట్టిన బతుకమ్మ సంబరాల్లో పాల్గొనేందుకు కవిత శ్రీరాంపూర్‌కు వచ్చారు. మహిళలతో కలిసి బతుకమ్మ పేర్చారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ బీఆర్ఎస్ ఉన్నపుడు తాము లాభాల వాటాను కార్మికులకు మొత్తం గ్రాస్ ప్రాఫిట్‌పై చెల్లించామని, టోటల్ లాభాల్లో వాటా ఇచ్చినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రెండేళ్లుగా 70 శాతం అభివృద్ధి పేరిట నిధులు పక్కన పెట్టి, ఆ తరువాత 34 శాతం లాభాల వాటా అని చెబుతున్నారని, దీనివల్ల కార్మికులకు నష్టం జరుగుతుందన్నారు. ప్రభుత్వ చర్యల వల్ల ఒక్కో కుటుంబానికి లక్షా 50వేలు తగ్గాయన్నారు. కార్మికుల కోసమే కదా కొట్లాడింది...ఈ కార్మికుల కోసమే కదా తెలంగాణ తెచ్చుకుందంటూ దీన్ని తాము చూస్తూ ఊరుకోమని అన్నారు. లెక్కల గారడి చేసి కార్మికులను మోసం చేస్తామంటే ఎల్లకాలం నడవదని, ఇంటికి లక్ష రూపాయలు ముఖ్యమంత్రి లాస్ చేసాడని ఎద్దేవా చేశారు. లాభాల్లో వాటా కార్మికులకు భిక్షం వేసినట్లు ముఖ్యమంత్రి ప్రకటించారని, అది కరెక్టు కాదన్నారు. సింగరేణిలో రాజకీయ జోక్యం ఉండకూడదని అన్నారు. సంస్థలో రాజకీయ జోక్యాన్ని సహించేదిలేదని, కార్మికుల చెమటతో తెలంగాణలో ప్రతి ఇంట్లో బుగ్గ వెలుగుతోందని, ఫ్యాన్ తిరుగుతోందని అన్నారు. ఆ విషయం మర్చిపోవద్దని హితవు పలికారు. గనులు, కార్మికులను కాపాడుకుంటేనే భవిష్యత్తు ఉంటుందన్న విషయం గుర్తుంచుకోవాలన్నారు. కొత్త బాయిలు తెరిచి, ఇక్కడి యువతకు కొత్త ఉద్యోగాలు ఇవ్వాల్సింది పోయి, కాంగ్రెస్ వచ్చిన తరువాత ఎక్కడో కర్నాటకలో బంగారం గని, ఇంకెక్కడో రాగి గని కొన్నారని ఎద్దేవా చేశారు. ఇదిలా ఉంటే ఆ గనులు ఏర్పాటు చేసేందుకు కూడా డబ్బులు లేవని ఎల్ఐసీ దగ్గర రూ. 3వేల కోట్లు అప్పు అడగడం సిగ్గు చేటన్నారు. స్వయంగా ప్రభుత్వం దగ్గర సింగరేణి సొమ్ము రూ. 42 వేల కోట్లు ఉంటే, దాన్ని ప్రభుత్వం సంస్థకు ఇయ్యకుండా, ఇతర గనులను అభివృద్ధి చేసేందుకు ఉ

2లో

## ఈసీ ప్రకటన తర్వాతే సీట్ల పంపకాలు..




పాట్నా: సెప్టెంబర్ 23 (నమస్తే హైదరాబాద్) బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో సీట్ల పంపకాలకు సంబంధించి అధికార ఎన్డీయే నాయకత్వం వ్యూహాత్మకంగా వ్యవహరించనుంది. ఎలక్షన్ కమిషన్ ఎన్నికల తేదీలను ప్రకటించిన తర్వాతే సీట్ల పంపకాలపై ఒక నిర్ణయానికి రావాలని భావిస్తోంది. ఇందువల్ల టిక్కెట్లు ఆశించే వాళ్లు పార్టీలు మారకుండా అడ్డుకట్ట వేయవచ్చని ఎన్డీయే కూటమి ఆలోచనగా ఉందని బీజేపీ వర్గాల సమాచారం. అసెంబ్లీ ఎన్నికల తేదీలను అక్టోబర్ 15వ తేదీలోగా ఎన్నికల కమిషన్ ప్రకటించే అవకాశాలున్నాయి. ప్రస్తుత అసెంబ్లీ గడువు నవంబర్ 22వ తేదీలో ముగియనున్నందున ఆ రోజుకల్లా ఎన్నికల ప్రక్రియ పూర్తికావాల్సి ఉంటుంది.బీజేపీ వర్గాల సమాచారం ప్రకారం, భాగస్వామ్య పక్షాలతో ఎన్డీయే ప్రస్తుతం ప్రాథమిక చర్చలు జరుపుతోంది. ఎన్నికల తేదీలను ఈసీ ప్రకటించిన అనంతరం సీట్ల పంపకాలపై తుది నిర్ణయం తీసుకోనుంది. ముందుగానే అభ్యర్థులను ప్రకటిస్తే టిక్కెట్లు దొరకని ఆశావహులు పార్టీ ఫిరాయించే అవకాశాలను ఉన్నందున అలాంటి

2లో

## రాబోయే రోజుల్లో మేడారం
## మరింత అభివృద్ధి..



ములుగు, సెప్టెంబర్ 23: మేడారంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపర్యటనకు భారీ ఏర్పాట్లు జరుగుతున్నాయి. మంత్రి సీతక్క దగ్గరుండి మరీ ఏర్పాట్లను పర్యవేక్షణ చేస్తున్నారు. మరో మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌తో కలిసి

2లో

## భూభారతి పేరుతో..
## నకిలీ పట్టాదారు పాస్ పుస్తకాలు..




2లో

# సింగరేణి గ్రాస్ ప్రాఫిట్‌లో కార్మికుల వాటా ఇవ్వాలి...

పయోగించకుండా, ఖర్చుల కోసం ఎల్‌ఐసీని అడుక్కొనే పరిస్థితి కల్పించారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సంస్థను ఎలా దివాలా తీయిస్తున్నదో కార్మికులు అర్థం చేసుకోవాలన్నారు. ముందుగా కాంగ్రెస్ నేతలు అవినీతిని తగ్గించుకోవాలని, వారు అవినీతిని తగ్గించుకుంటే కొత్తబాయిలు, ప్రాజెక్టులు వస్తాయని, అప్పుడు వందలు, వేలాది మందికి ఉద్యోగాలు ఇచ్చే అవకాశం ఉంటుందని, ఆ దిశగా ప్రయత్నం చేయాలని అన్నారు.

పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల్లో చూస్తే ఆడికెల్లి ఈడిదాకా కాంగ్రెస్ నాయకులు గెలిచి కూర్చున్నారనీ, పోనీ ఎమన్నా మంచి పనులు చేసింద్రా అంటే.... మొత్తం గూండాయిజమే చేస్తున్నారని ఆరోపించారు. అందరినీ కొట్టించడం, జైళ్లో పెట్టడం, పోలీసులకు పట్టించడం వంటి చర్యలు జరుగుతున్నాయని, కాంగ్రెస్ రాజ్యం నడుస్తుందా....? పోలీస్ రాజ్యం నడుస్తుందా....? అర్థంగాని పరిస్థితి ఉందన్నారు. దాన్ని తగ్గించుకోవలసిన అవసరం ఉందని, తెలంగాణ ప్రజలు కొన్ని రోజులే సైలెంట్‌గా ఉంటారని, ఎవరు ఏం చేస్తున్నారో గమనిస్తూ ఉంటారన్నారు. ఇట్లనే దౌర్జన్యం చేస్తే మళ్లీ అవకాశం వచ్చినప్పుడు ప్రతిపక్షంలో కూర్చోబెడతారు తప్ప....అధికారంలో కొనసాగించన్న విషయాన్ని కాంగ్రెస్ నాయకులు గుర్తు పెట్టుకోవాలని హితవు పలికారు.

సింగరేణి జాగృతి భవిష్యత్తులో రాజకీయ పార్టీగా అవతరిస్తదా..? అన్న విలేకరుల ప్రశ్నకు సమాధానమిస్తూ భవిష్యత్తులో జాగృతి ఏం చేస్తుందన్నది సింగరేణి కార్మికులే నిర్ణయించాలన్నారు. తెలంగాణ రాకుముందు కూడా కార్మికుల మధ్యనే తాను ఉన్నానని, అప్పుడు ప్రతి సంవత్సరం ఏదో ఒక చోట బతుకమ్మ ఆడానన్నారు. ఇప్పుడు కూడా అదే చేస్తున్నానని, రేపు పొద్దున కూడా ఏం జేయాలన్న సింగరేణి కార్మికుల వద్దకే వస్తానని స్పష్టం చేశారు. ఆ తరువాత సమయం, అవసరాన్ని బట్టి ప్రకటిస్తామన్నారు. ఇది తన ఒక్కదాని లాభం కోసం కాదని, ఏం చేసినా అందరికి మంచి కోసం చేయాలని, దాని కోసం ప్రయత్నిస్తానని తెలిపారు.

సింగరేణి జాగృతి అధ్యక్షురాలిగా కొత్త గనులు రావడానికి ఏం చర్యలు తీసుకుంటున్నారని ప్రశ్నించగా,

కేసీఆర్ సంవత్సరానికి ఐదు గనులు ఓపెన్ చేయవచ్చనే సమగ్ర రిపోర్టు తయారు చేయించారన్నారు. దాన్ని కార్రరూపంలోకి తేవాల్సిన అవసరం ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ఒక్క గని కూడా తెరిచే ఉద్దేశ్యం లేదని, సంవత్సరానికి 5 గనులు తెరవండని సూచించారు. ఇటీవల సీఎండీని కలిసి కొత్త గనుల ఏర్పాటుపై చర్చించామని, అందుకోసం హెచ్ఎంఎస్, సింగరేణి జాగృతి కలిసి పోరాటం చేస్తాయని స్పష్టం చేశారు.

# ఈసీ ప్రకటన తర్వాతే సీట్ల పంపకాలు..

ఇబ్బందులు తలెత్తకుండా ఎన్డీయే ఆచితూచి వ్యవహరించనుందని చెబుతున్నారు.

పట్టుదలతో ఉన్న చిరాగ్ పాశ్వాన్

సీట్ల షేరింగ్ వ్యవహారంలో ఎన్డీయే భాగస్వామి అయిన కేంద్ర మంత్రి, లోక్ జనశక్తి పార్టీ (రామ్‌విలాస్) నేత చిరాగ్ పాశ్వాన్ సాధ్యమైనన్ని ఎక్కువ సీట్లు తమ వాటాగా రాబట్టాలనే పట్టుదలతో ఉన్నారు. గత ఏడాది లోక్‌సభ ఎన్నికల్లో ఐదు సీట్లలో పోటీ చేసి ఐదింట్లోనూ గెలవడంతో ఈసారి 40 అసెంబ్లీ సీట్లు కావాలని ఆయన పట్టుబడుతున్నట్టు సమాచారం. పాశ్వాన్ మద్దతుదారులు ఆయనను సీఎం అభ్యర్థిగా ఫోకస్ చేస్తుండటం కూడా కీలకంగా మారింది. నితీష్‌ను సీఎంగా అంగీకరిస్తామని ఆయన పైకి చెబుతున్నా ప్రస్తుత ప్రభుత్వంపై ఆయన చేసిన బహిరంగ విమర్శలు అనేక ప్రశ్నలకు తావిస్తున్నాయి. అదీగాక, గతంలో నీతీష్-చిరాగ్, నితీష్-రామ్ విలాస్ పాశ్వాన్ మధ్య విభేదాలు అందరికీ తెలిసిందే. సీట్ల షేరింగ్ విషయంలో రాజీ లేదని కూడా చిరాగ్ చెబుతున్నారు. తన వర్గం వారిని సంతృప్తి పరచాలన్నా ఎక్కువ సీట్లు డిమాండ్ చేయాల్సిన పరిస్థితి ఆయనకు ఉంది.

చిరాగ్ పాశ్వాన్ 40 ప్లస్ సీట్లు అడుగుతుంటే, నీతీష్ కుమార్ జేడీయూ మాత్రం 20 సీట్లకే చిరాగ్‌ను కట్టడి చేయాలని భావిస్తున్నట్టు చెబుతున్నారు. బీజేపీ నేతలు మాత్రం ఎన్డీయేకు చిరాగ్ కీలకమని చెబుతున్నారు. 2020 ఎన్నికల్లో చిరాగ్ పార్టీ సొంతంగా 135 సీట్లలో పోటీ చేసింది. కేవలం ఒకే సీటులో ఆ పార్టీ గెలిచినప్పటికీ ఓట్లు చీల్చడం ద్వారా నితీష్ జేడీయూకు గట్టి దెబ్బ కొట్టింది. మళ్లీ ఇదే పరిస్థితి ఈసారి పునరావృతం కారాదని బీజేపీ భావిస్తోంది.

ఎన్డీయే నెంబర్ గేమ్

మరోవైపు, కాస్త అటూఇటూగా సీట్ షేరింగ్ ఫార్ములా రెడీ అయినట్టు బీజేపీ వర్గాలు చెబుతున్నాయి. 243 అసెంబ్లీ స్థానాలకు గాను జేడీయూ-బీజేపీ చెరో 100కు పైగా సీట్లలో పోటీ చేయనున్నాయి. ఈ రెండిట్లోనూ కూటమిలో బిగ్ బ్రదర్ తామేననే సందేశం వెళ్లేందుకు వీలుగా జేడీయూ బీజేపీ కంటే ఎక్కువ సీట్లలో పోటీ చేసే అవకాశం ఉంది. నిజానికి 2020 ఎన్నికల్లో ఇలాంటి ఏర్పాట్లే జరిగినప్పటికీ బీజేపీ 110 స్థానాలకు 74 చోట్ల గెలిచి సత్తా చాటుకుంది. జేడీయూ 115 సీట్లలో పోటీ చేసి కేవలం 43 సీట్లు గెలిచింది. కాగా, ఈసారి బీజేపీ-జేడీయూ చెరో 100 సీట్లు పంచుకుంటే కూటమిలోని మూడు భాగస్వామ్య పార్టీలు తక్కిన 40 సీట్లు పంచుకోవాలి. మరి చిరాగ్ పాశ్వాన్‌కు దక్కేవి ఎన్ననేదే ప్రస్తుత ప్రశ్న.

# నవరాతి ఉత్సవాలలో పాల్గొన్న మిరియాల ప్రీతం



**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా చందానగర్ డివిజన్ ఇందిరానగర్‌లో ఏర్పాటుచేసిన హౌఅమ్మవారిని మొదటి రోజు మిరియాల ప్రీతం స్థానికులతో హౌకలిసి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హౌదసరా నవరాత్రి ఉత్సవాల సంధర్భంగా శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రజలంతా భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని,అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ప్రజలంతా ఆయురారోగ్యాలతో,సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాన్ని ఇందిరా నగర్ హనుమాన్ యూత్ అసోసియేషన్ సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హౌసాయి , కళ్యాణ్, శివ, నరేష్, విజయ్, సిద్దు, తదితరులు పాల్గొన్నారు.

# రాబోయే రోజుల్లో మేడారం మరింత అభివృద్ధి..

వనదేవతలను మంత్రి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఏబీఎన్-ఆంధ్రజ్యోతితో మంత్రి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ నాయకులు విమర్శలకే పరిమితం, వారి హయాంలో ఎలాంటి అభివృద్ధి చేయలేదన్నారు. మేడారం మూలాలను కాపాడుకుంటామని తెలిపారు. ఆదివాసీల మనోభావాలకు తగినట్టుగా గద్దెల మార్పులు చేస్తున్నామని చెప్పారు. పూజారులతో మరోసారి సీఎం చర్చించి డిజైన్‌లు ఫైనల్ చేస్తారని వెల్లడించారు. బయటి వ్యక్తులు, రాజకీయ నాయకుల అభిప్రాయాలు కాకుండా ఆదివాసి పూజారుల సమ్మతితో అభివృద్ధి చేస్తామని మంత్రి తెలిపారు. సీఎం సహా మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్ రాబోతున్నారన్నారు. సీఎం ప్రత్యేకంగా మేడారం వరాలు ఇవ్వాల్సిన అవసరం లేదని.. అడగకుండానే ఆయన అన్నీ చేస్తున్నారని చెప్పుకొచ్చారు. రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధి చేస్తామని మంత్రి సీతక్క ప్రకటించారు.మరోవైపు.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బేగంపేట ఎయిర్‌పోర్ట్ నుంచి మేడారం బయలుదేరి వెళ్లారు. సీఎం వెంట మంత్రి కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి ఉన్నారు. మేడారం సమ్మక్క, సారలమ్మ అమ్మవార్లను ముఖ్యమంత్రి దర్శించుకోనున్నారు. స్థానిక పూజారులు, పెద్దలతో ఆలయ అభివృద్ధి పనులపై రేవంత్ సమీక్షించనున్నారు. అనంతరం స్థానికంగా ఏర్పాటు చేసిన బహిరంగసభలో పాల్గొననున్నారు సీఎం. ఆలయ అభివృద్ధి పనులకు సంబంధించి డిజిటల్ ప్లాన్‌ను ముఖ్యమంత్రి రేవంత్ విడుదల చేయనున్నారు.

# భూభారతి పేరుతో.. నకిలీ పట్టాదారు పాస్ పుస్తకాలు..

ఖమ్మం: ఆధునిక సాంకేతికతను ఉపయోగించుకొని కొందరు వ్యక్తులు మోసాలకు పాల్పడుతున్నారు. డబ్బు సంపాదించడమే లక్ష్యంగా.. వివిధ రకాల మోసాలు, నేరాలకు పాల్పడుతున్నారు. వారి స్వలాభం కోసం లేనోడి పొట్టను కొడుతున్నారు. తాజాగా ఇలాంటి ఘటనే ఒకటి జిల్లా కేంద్రంలో వెలుగు చూసింది. పట్టాదారు పాసు పుస్తకాలు ఇప్పిస్తామని ఓ ముఠా రైతుల నుంచి డబ్బులు దండుకుంది. రైతుల ఫిర్యాదు మేరకు ముఠా గుట్టురట్టు చేసి ముఠా సభ్యులను పోలీసులు అరెస్ట్ చేశారు.పోలీసుల కథనం ప్రకారం.. భూ భారతిలో పట్టాదారు పాస్ పుస్తకాలు ఇప్పిస్తామంటూ ఓ ముఠా రైతులను మోసం చేసినట్లు పోలీసులు తెలిపారు. డబ్బులు ఇచ్చి పట్టాదారు పుస్తకం కోసం వెళ్లగా.. నకిలీ పట్టాదారు పాస్ పుస్తకాలను రైతులకు ఇచ్చేవారని పేర్కొన్నారు. బయ్యారంలో కలర్ జిరాక్స్ మిషిన్లను పాల్వంచలో ప్రింటింగ్ మిషన్లను ఏర్పాటు చేసుకుని నకిలీ పాస్ పుస్తకాలతో దందా చేసినట్లు గుర్తించినట్లు చెప్పారు.

కొందరు రైతులకు పాస్ పుస్తకం ఇవ్వడం ఆలస్యం కావడంతో.. అనుమానం వచ్చిన రైతులు కూసుమంచి పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు వివరించారు. ఈ మేరకు తనిఖీలు చేపట్టి ముఠాలోని ముగ్గురు సభ్యులను అరెస్ట్ చేసినట్లు వెల్లడించారు. ఖమ్మం జిల్లాతో పాటు ఆరు జిల్లాలలో ఈ ముఠా మోసాలు చేసినట్లు గుర్తించామన్నారు. ఈ మేరకు నకిలీ పాస్ పుస్తకాల దందాపై లోతుగా విచారణ చేపట్టినట్లు పోలీసులు వెల్లడించారు.

# అభివృద్ధి పనులపై పంచాయతీ రాజ్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం లో పాలకుర్తి ఎమ్మెల్యే

**పాలకుర్తి (నమస్తే హైదరాబాద్ ):**పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పంచాయతీరాజ్ శాఖ ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి పాల్గొని ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ, పాలకుర్తి, కొడకండ్ల, దేవరుప్పుల, మండలాల్లో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని సమీక్షించారు. రహదారులు, సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, భవన నిర్మాణాలు వంటి ప్రాజెక్టులు వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.

ప్రభుత్వం కేటాయించిన నిధులను సమర్థవంతంగా వినియోగించుకోవాలని, నాణ్యతా ప్రమాణాలు ఖచ్చితంగా పాటించాలని వారు ఆదేశించారు. ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించడానికి అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. పనులలో జాప్యం, నిర్లక్ష్యం చోటు చేసుకోరాదని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

అలాగే, అభివృద్ధి పనులు పూర్తి కాకపోవడం వల్ల ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రతి అధికారిని గ్రామస్థాయిలో పర్యవేక్షణ చేసి ప్రజల అభిప్రాయాలు సేకరించాలని, పారదర్శకతతో పనులు చేయడం ద్వారానే విశ్వాసం నిలుస్తుందని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి తెలిపారు.

ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రావు, డిఇ రామలింగ చారి, స్పెషల్ ఏ.ఈ. శ్రీనివాస్,



ఏ.ఈ. రాహుల్, ఏఈ మహేష్, పంచాయతీరాజ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 10వ ఆయుర్వేద దినోత్సవ సందర్భంగా ఉచిత మెడికల్ క్యాంప్





**ఘట్కేసర్ సెప్టెంబర్ 23 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని డ్వాక్రా మహిళ గ్రూప్ బిల్డింగ్ లో మేడ్చల్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ డాక్టర్ శ్రీవల్లి ఆధ్వర్యంలో పదవ ఆయుర్వేద దినోత్సవ సందర్భంగా ప్రభుత్వ ఆయుర్వేద డిస్పెన్సరీ సీనియర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జంగయ్య, డాక్టర్ భాను రేఖ ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరాన్ని నిర్వహించారు. బీపీ షుగర్ పరీక్షలు అన్ని జరిపి వారికి ఉచితంగా ఆయుర్వేద మందులు ఇవ్వడం జరిగింది. ఘట్కేసర్ లోని వివిధ నాయకుల సహాయ సహకారాలతో ఈ కార్యక్రమం విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమంలో 100 మందికి పైగా ప్రజలు వచ్చారు. శ్రీవల్లి మాట్లాడుతూ సంజీవరెడ్డి, మెడికల్ టీం స్వాతి, ఫార్మసిస్ట్ బిక్షపతి, వెంకన్న, మునవర్, సహకరించిన రాజకీయ నాయకులకు, ధర్మేంద్ర మరియు మున్సిపల్ సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# 14వ రోజుకు చేరిన రిలే నిరాహార దీక్ష





**ఘట్కేసర్ సెప్టెంబర్ 23 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని ఎమ్మార్వో ఆఫీస్ కార్యాలయం ఎదుట రైతు రుణమాఫీ సాధన సమితి ఆధ్వర్యంలో 14వ రోజుకు చేరిన రిలే నిరాహార దీక్ష.

ఈ రిలే నిరాహార దీక్షలో కొమ్మిడి మహిపాల్ రెడ్డి, బచ్చు నగేష్ కుమార్, కొమ్మిడి జయపాల్ రెడ్డి, చుక్కల రవిశంకర్, కట్ట మధుసూదన్ రెడ్డి, ఎర్రోళ్ల మురళి, పడమటి శ్రీనివాస్ రెడ్డి, పడమటి భూపాల్ రెడ్డి పాల్గొన్నారు.

14వ రోజు రైతు రుణమాఫీ సాధన సమితి తో పాటు మేడ్చల్ జిల్లా ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి తో కలిసి మేడ్చల్ జిల్లా ఇన్చార్జ్ మంత్రివర్యులు దుద్దుల శ్రీధర్ బాబుని వారి కార్యాలయంలో కలిసి ఘట్కేసర్ మండల రైతుల సమస్యలను మంత్రికి వివరించడం జరిగింది, దీనిపై తాను స్పందిస్తూ రైతుల రుణమాఫీ సమస్యను ఆర్థిక శాఖ మంత్రివర్యులు కి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇవ్వడం జరిగింది.

ఈ కార్యక్రమంలో రామ్ రెడ్డి, బండారి శ్రీనివాస్ గౌడ్, రేసు లక్ష్మారెడ్డి, సింగిరెడ్డి సాయిరెడ్డి, వేముల మహేశ్వర్ గౌడ్, బొక్క కృష్ణారెడ్డి, బొక్క రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఈ సభకు సంఘీభావంగా పన్నాల కొండల్ రెడ్డి, ఏనుగు సుదర్శన్ రెడ్డి, మారం లక్ష్మారెడ్డి , రవ్వ శరత్, రైతు రుణమాఫీ సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

# ఊరు వెళ్తున్నారా జరబద్రం ఎస్సై సిహెచ్ వెంకటేశ్వర్లు




**కొత్తవారి కదలికలపై సమాచారం అందించాలి**

**కాలనీల్లో, ఇంటి పరిసరాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు శ్రేయస్కరం**

**తిరుమలగిరి సబ్ ఇన్స్పెక్టర్ సి హెచ్ వెంకటేశ్వర్లు**

**తిరుమలగిరి , (నమస్తే హైదరాబాద్ ప్రతినిధి):** బతుకమ్మ , దసరా పండుగ నేపథ్యంలో తిరుమలగిరి పట్టణ మండల కేంద్రం నుండి దూర ప్రాంతాలకు వెళ్లేవారు సమాచారం ఇస్తే వారి ఇంటిపై నిఘా ఉంచుతామని ఎస్సై సి హెచ్ వెంకటేశ్వర్లు అన్నారు. ప్రజలు ఇళ్లల్లో లేని సమయం చూసుకొని నేరస్తులు దొంగతనాలకు పాల్పడే అవకాశం ఉందని చోరీల నివారణకు రాత్రి వేళలో గస్తీ కాస్తమని అన్నారు. ఎవరైనా ఊరు వెళ్ళే పరిస్థితుల్లో ఉన్నట్లయితే దొంగతనాలు నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇంటి చిరునామా ఫోన్ నెంబర్ నూ స్థానిక పోలీస్ స్టేషన్ లో నమోదు చేసినట్లయితే వారి ఇంటిపై నిఘ ఉంచుతామని వివరించారు. మరియు సీసీ కెమెరాలు అమర్చుకొని వాటి సెక్యూరిటీ ద్వారా ఇంటర్నెట్ అనుసంధానం ఉన్న మొబైల్ నుండి తమ పరిసరాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించుకోవాలని అన్నారు. బంగారం వెండి ఇతర విలువైన వస్తువులు ఇంట్లో ఉంచకుండా బ్యాంక్ లాకర్లో భద్రపరచుకోవాలని సొంత ఊర్లకు మరియు విహారయాత్రలకు వెళ్లేవారు తమ పర్యటన వివరాలను సామాజిక మాధ్యమాలలో పంచుకోవద్దని తెలిపారు. అనుమానస్పద వ్యక్తుల ఎవరైనా సంచరించినట్లయితే వెంటనే డయల్ 100 లేదా స్థానిక పోలీస్ స్టేషన్లో సమాచారం ఇవ్వాలని తెలిపారు.

# అంగన్వాడి కేంద్రంలోనే నాణ్యమైన విద్య లభిస్తుంది

## పూర్వ విద్యపై అవగాహన నిర్వహించిన అంగన్వాడి టీచర్ రామతార కనకలక్ష్మి





**దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్)** దేవరుప్పుల మండలం బోడదేశ్య తండాలో ధర్మాపురం తండాలో అంగన్వాడి కేంద్రంలో మంగళవారం పూర్వ ప్రాథమిక విద్యపై అవగాహన కార్యక్రమం నిర్వహించిన అంగన్వాడి టీచర్ రామ తార. కనక లక్ష్మి. ఈ సందర్భంగా మాట్లాడుతూ, పోషణ మాసంలో భాగంగా పూర్వ ప్రాథమిక విద్య యొక్క అవశ్యకతపై తల్లులకు అవగాహన కల్పిస్తూ మూడు నుండి ఐదు సంవత్సరంల లోపు వయసు గల పిల్లల యొక్క అభివృద్ధి 85శాతం వరకు ఈ వయసులోనే అభివృద్ధి చెందుతుందని ఈ వయసును అత్యా%శీ%త కీలకమైన దశ అంటూ ఈ దశంలో బిడ్డలకు అన్ని రకాల సృజనాత్మకత శాస్త్రీయ పరిజ్ఞానాలపై పిల్లలకు అభివృద్ధి చేసే దిశగా అంగన్వాడి పాఠశాలలు పనిచేస్తున్నాయన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను నిర్లక్ష్యం చేయకుండా అంగన్వాడి పాఠశాలకు పంపి తమ పిల్లలలో సమగ్ర అభివృద్ధి జరిగేలా చూడవలసిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందని వివరించారు, ఈ కార్యక్రమంలో, అంగన్వాడి పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు, పాల్గొన్నారు

# అర్హులైన వారికీ ఇందిరమ్మ ఇండ్ల పత్రాలు అందజేసిన వరంగల్ ఎంపీ , ఎమ్మెల్యే




**కాజీపేట, సెప్టెంబర్ 23 (నమస్తే హైదరాబాద్ ):** పశ్చిమ నియోజకవర్గం లోని కాజీపేట మండలం 47 డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇందిరమ్మ కమిటీ సభ్యులు డివిజన్ లో పార్టీలకు అతీతంగా అర్హులైన వారికీ ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను హన్మకొండ లోని అంబేద్కర్ భవన్ లో పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి చేతుల మీదుగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను అందించారు. అనంతరం ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా నిజమైన అర్హులను గుర్తించిచి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయించిన డివిజన్ కాంగ్రెస్ నాయకులని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అభినందించారు. అదేవిధంగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు తీసుకున్నవారు వెంటనే ఇండ్ల నిర్మాణం చేసేవిధంగా దగ్గర ఉండి చూడాలని ఎప్పటికప్పుడు అధికారులతో చర్చిస్తూ అర్హులైన అందరికీ న్యాయం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో 47 డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడుఅధ్యక్షుడు షేక్ అస్గర్ కాంగ్రెస్ నాయకులు మైసరపు సిరి ల్ లారెన్స్ జిల్లా కాంగ్రెస్ నాయకుడు ఇప్ప శ్రీకాంత్ మాజీ డివిజన్ అధ్యక్షులు దొంగల కుమార్ యాదవ్ సిల్వర్ విజయభాస్కర్ తమ్ముడి మధు బర్ల రాజ్ కుమార్ మధు దువ్వ రాజులు నాగ మహేష్ మహమ్మద్ అలీమ్ భాయ్ ఇంద్రమ్మ ఇండ్ల పత్రాలు అందుకున్న వివిధ పార్టీ వారు మరియు డివిజన్ ప్రజలు బిజెపి 47 డివిజన్ అధ్యక్షుడు గంధ శ్రీ శ్రీకాంత్ 47 డివిజన్ మహిళా అధ్యక్షురాలు పూర్ణిమ రాబట్ 47వ డివిజన్ టిఆర్ఎస్ ఉద్యమకారుడు కొంకటి దయాకర్ మరియు డివిజన్ కు సంబంధించిన ప్రజలు పాల్గొన్నారు .

# ఎంబిబిఎస్ సీటు సాధించిన విద్యార్థి అరుణ్ ని అభినందించిన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి





**నమస్తే హైదరాబాద్ ,సెప్టెంబర్ 23 (వేలేరు)** హనుమకొండ జిల్లా వేలేరు మండలం కమ్మరిపేట గ్రామానికి చెందిన నిరుపేద విద్యార్థి జోడుముంతల అరుణ్ (తండ్రి: జోడుముంతల నర్సయ్య) కష్టపడి చదివి నిజాంబాద్ ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ సీటు సాధించాడు ఈ సందర్భంగా జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి గారు అరుణ్‌ను అభినందించారు తన సొంత ప్రాంత విద్యార్థి డాక్టర్ అవ్వడానికి తొలి అడుగు వేయడం ఎంతో గర్వకారణమని మరింతగా చదివి పెద్ద వైద్యుడిగా ఎదిగి ప్రాంత ప్రజలకు సేవలు చేయాలని ఆశీర్వదించారు అరుణ్ సాధించిన ఈ విజయం కమ్మరిపేట గ్రామానికి స్టేషన్‌ఘనపూర్ నియోజకవర్గానికి గర్వకారణంగా నిలిచింది

# కొండకల్ శంకర్ గౌడ్ కు సాయిబాబా ఘనంగా నివాళులు



**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** తెలంగాణ రాష్ట్ర మలి దశ ఉద్యమకారులు దివంగత కొండకల్ శంకర్ గౌడ్ 11 వ వర్ధంతి సందర్భంగా బుధవారం ఖాజాగూడ లోని గచ్చిబౌలి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా నివాళులు ఆరోపించారు.ఈ కార్యక్రమం లో అంజమ్మ ,రమేష్ గౌడ్,శామ్లెట్ శ్రీనివాస్, బాలమణి, తాహెర్ ,మాధవి ,బురాన్ తదితరులు పాల్గొన్నారు.

# చిన్న నాటి మిత్రునికి ఆర్థిక సహాయం



**తిరుమలగిరి. సెప్టెంబర్ 23. (నమస్తే హైదరాబాద్ ప్రతినిధి)** తిరుమలగిరి మున్సిపల్ కేంద్రానికి చెందిన 1988-89 బ్యాచ్ పదవ తరగతి మిత్రుడు ఆవనగంటి యాదగిరి ఇటీవల మృతిచెందగా అందరూ కలిసి 22 వేల రూపాయల ఆర్థిక సహాయం మంగళవారం నాడు మృతుని కుటుంబానికి అందజేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ చిన్ననాటి మిత్రుడు యాదగిరి కుటుంబానికి తా మంత కలిసి ఆర్థిక సాయం అందజేశామని తెలిపారు యాదగిరి కుటుంబానికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలిపారు ఈ కార్యక్రమంలో గిలకత్తుల వెంకన్న గౌడ్ చేను శ్రీనివాస్ తునికి పాటీ రాంబాబు , నాగుల గాని లక్ష్మయ్య గిరి గౌడ్ మూడ వెంకన్న మద్దెల మహేష్ సంజీవ రెడ్డి మూల శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


# జూబ్లీహిల్స్ ఉపఎన్నిక బూత్ కమిటీ ఇన్చార్జిగా పిల్లి నాగరాజు నియామకం



**హైదరాబాద్, సెప్టెంబర్ 23 ( నమస్తే హైదరాబాద్):** జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నేపద్యంలో ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి కి ఇన్ చార్జీ ఇచ్చిన నేపథ్యంలో బూత్ వైస్ కమిటీల ఇన్చార్జిలను మంగళవారం ఎన్ని కోవడం జరిగింది. ఉప్పల్ డివిజన్ సీనియర్ బిఆర్ఎస్ నాయకులు పిల్లి నాగరాజును బూత్ కమిటీ ఇన్చార్జిగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా పిల్లి నాగరాజు మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఇచ్చిన బూత్ ఇంచార్జి బాధ్యతను సక్రమంగా నిర్వహించి అత్యధిక మెజారిటీతో బీఆరెస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ ని గెలిపిస్తామని పిల్లి నాగరాజు పేర్కొన్నారు.

# అప్పుల బాధతో పురుగుల మందు తాగి వ్యక్తి మృతి

పెద్దవడుగూరు లోని బీసీ కాలనీకి చెందిన తలారి సురేష్ 35 అనే వ్యక్తి అప్పుల బాధతో పురుగులు మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై ఆంజనేయులు తెలిపారు. సురేష్ కొన్ని రాము సంవత్సరాలుగా ప్రైవేట్ ఫైనాన్స్ వ్యాపారం చేస్తూ అందులో 6.30లక్షలు అప్పులు కావడంతో మనోవేదనకు గురై మంగళవారం ఇంటిలో పురుగులు మందు తాగి ఆత్మయత్నానికి పాల్పడ్డారు. బంధువులు కనుగొని చికిత్స కోసం పామిడి ఆసుపత్రికి తరలించారు ఇక్కడ చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందినట్లు చెప్పారు. మృతుడికి భార్య రజిత కుమారుడు తారక్ కుమార్తె గీతిక పిల్లలు ఉన్నారు. భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఆంజనేయులు తెలిపారు..



## తెలంగాణ శాసనమండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి కి జన్మదిన శు భాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నేతలు



**ఉప్పల్, సెప్టెంబర్ 23 ( నమస్తే హైదరాబాద్):** తెలంగాణ శాసనమండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి ని మంగళవారం వారి నివాసంలో ఉప్పల్,మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జిలు మందుముల పరమేశ్వర్ రెడ్డి,వజ్రేష్ యాదవ్,టీపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి నర్స రెడ్డి బూపతి రెడ్డి లు కలిసి ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేతలు మాట్లాడుతూ తెలంగాణ శాసన శాసనమండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి కొనసాగుతూ ప్రజా సమస్యలపై నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రజా సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లిన వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తున్నారని వారు వెల్లడించారు.

# కాంగ్రెస్ పార్టీ బస్తీ బాట





నమస్తే హైదరాబాద్ (కూకట్పల్లి): సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ముందుకు సాగుతోంది. టీపీసీసీ ఉపాధ్యక్షుడు%ూ% జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్%ూ% కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇన్చార్జి బండి రమేష్ మంగళవారం రోజున నియోజకవర్గ పరిధిలోని అల్లాపూర్ డివిజన్ సఫదర్ నగర్ ఏ బి సి అండ్ ఈ బ్లాక్ లో స్థానిక నాయకులతో కలిసి విస్తృతంగా పర్యటించారు.త్రాగునీరు రహదారులు డ్రైనేజీ లైన్లు వీధిదీపాలు సుందరీకరణ మొక్కలు నాటడం వంటి మౌలిక సదుపాయాల కల్పనపై ఆయన బస్తీ వాసులతో విస్తృతంగా చర్చించారు. సఫదర్ నగర్ లో డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడంతో మురుగునీరు పారుదలకు ఇబ్బంది ఎదురవుతుందని మురికి నీరు నిలిచి దోమలు వృద్ధి చెందుతున్నాయని స్థానికులు రమేష్ దృష్టికి తీసుకువచ్చారు. ఇక్కడ మంజీరా పైప్ లైన్ల మధ్య ప్రాంతాన్ని సుందరీకరణ చేయాలని సూచించారు. ఆయా సమస్యలపై వాటర్ వర్క్స్ జి ఎం తో పాటు సంబంధిత ఇతర అధికారులతోనూ రమేష్ ఫోన్ లో మాట్లాడి వెంటనే పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, హుస్సేన్, వాజిద్ పాషా, మొయినిద్దీన్ , విట్టల్ రెడ్డి , జమీర్ , సుధాకర్ రెడ్డి , అబ్దుల్లా, నజీర్, నసీర్, షఫీ, కనకయ్య, జఖీర్ ,అహ్మద్ ,రఫీ ,కరీం ,ఇమ్రాన్, గోపాల్ రెడ్డి, పల్లపు వేణు, మోయిజ్ , యాదగిరి, సాయి తులసి తదితరులు పాల్గొన్నారు.

## శాసనమండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఉప్పల్ కాంగ్రెస్ నేతలు



**ఉప్పల్, సెప్టెంబర్ 23 ( నమస్తే హైదరాబాద్):** తెలంగాణ రాష్ట్ర శాసనమండలి చీఫ్ విప్, మాజీ రవాణా శాఖ మంత్రి ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి ని వారి ఇంటి దగ్గర మంగళవారం కలిసి ఘనంగా సత్కరించి ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జనంపల్లి వెంకటేశ్వర రెడ్డి , టిపిసిసి యూత్ మాజీ జనరల్ సెక్రెటరీ గడ్డం రవికుమార్ , రామంతపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తవిడబోయిన గిరిబాబు, ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ జనరల్ సెక్రెటరీ సర్వీ మురళి గౌడ్ , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, విశ్వకర్మ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు పబ్బోజ్ బిక్షపతి చారి తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని ఆకాంక్షించారు. మరెన్నో ఉన్నతమైన పదవులు అధిరోహించాలని వారు మనస్ఫూర్తిగా కోరుకున్నారు.

# బిజెపి ఎస్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు రవి నాయక్ శుభాకాంక్షలు తెలిపిన పోతగాని గోపాల్ గౌడ్

### - పూజా కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్





**హైదరాబాద్, సెప్టెంబర్ 23 ( నమస్తే హైదరాబాద్):** భారతీయ జనతా పార్టీ ఎస్. టి. మోర్చా రాష్ట్ర అధ్యక్షుడిగా నియమితులైన రవి నాయక్ నేనావత్ మంగళవారం రాష్ట్ర కార్యాలయంలో పదవీ బాధ్యతలు స్వీకరించబోతున్న శుభ సందర్భంగా వారు ఉదయం నాచారం శ్రీ హనుమాన్ దేవాలయం లో పెద్దలు, మాజీ ఎమ్మెల్యే ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ తో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి వారి ఆశీర్వచనం తీసుకొని ర్యాలీగా రాష్ట్ర కార్యాలయానికి బయలుదేరి అక్కడ గిరిజన, ఆదివాసీ తెగల సాంస్కృతిక నృత్యాలు నడుమ భారీ ర్యాలీతో రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచంద్రా రావు ఆశీస్సులు పొంది రాష్ట్ర కార్యాలయంలోకి అడుగుపెట్టడం ఆయన కార్యాలయంలో పండితుల వేద మంత్రాలతో పూజలు నిర్వహించి, ఆశీర్వచనం తీసుకొని కార్యకలాపాలు మొదలుపెట్టడం జరిగింది. కార్యక్రమంలో పాల్గొని రవి నాయక్ ను ఘనంగా శాలువాతో సత్కరించి జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్ శుభాకాంక్షలు తెలియజేశారు.

## మరణించిన సహచరుడి కుటుంబానికి మానవతా హస్తం.. యూనియన్ అధ్యక్షుడు గబ్బేట ఎల్లేష్




**కాజీపేట్, సెప్టెంబర్ 23 (నమస్తే హైదరాబాద్ ):**ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన కడిపికొండకు చెందిన పెయింటింగ్ కార్మికుడు బాస్కె రాజకుమార్ కుటుంబానికి కాజీపేట్ పెయింటింగ్ యూనియన్ సహాయ హస్తం అందించింది. యూనియన్ అధ్యక్షుడు గబ్బేట ఎల్లేష్ ఆధ్వర్యంలో 50 కిలోల బియ్యాన్ని మరణించిన కార్మికుడి కుటుంబానికి అందజేశారు.ఈ సందర్భంగా యూనియన్ సభ్యులు సహకరించగా, సహచర కార్మికుల పట్ల అండగా నిలవడం తమ బాధ్యత అని యూనియన్ నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో ముఖ్య సలహాదార్లు బస్కె రాజు, ఇనుగాల సతీష్, బొల్లె శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు సంద్ర లాజర్, కోశాధికారి %ూఖ% జెలీల్ అహమద్, ప్రధాన కార్యదర్శి కీర్తి సురేష్, కనకం శివకుమార్, సభ్యులు ఇల్లందుల ఐలేష్, సివ్వి తిరుపతి, మంద రాజకుమార్, కనకం అనిల్, సిద్దంకి విల్సన్ రాజు, దర్శనలా సురేష్, వస్కుల కుమార్, బస్కె యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లమ్మబండ హిందు స్మశానవాటిక సుందరికరణ పనులను పరిశీలించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్





నమస్తే హైదరాబాద్ (కూకట్పల్లి): ఆల్విన్ కాలనీ డివిజన్124 పరిధిలోని ఎల్లమ్మబండ హిందు స్మశానవాటిక లో సుమారు యాభై లక్షల రూపాయల నిధులతో నిర్మిస్తున్న బర్నింగ్ ఫ్లాట్ ఫారం, టాయిలెట్ బ్లాక్ నిర్మాణ పనులను మరియు సుమారు కోటి రూపాయల నిధులతో నిర్మిస్తున్న సిట్టింగ్ గ్యాలరీ, పూజగది, సెక్యూరిటి రూమ్ మరియు కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ జి.ఎచ్.ఎం.సి అధికారులతో కలిసి గ్రేవ్ యార్డ్ లో పాదయాత్ర చేసి అభివృద్ధి నిర్మాణ పనులను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ హిందు స్మశానవాటికలో నిర్మిస్తున్న బర్నింగ్ ఫ్లాట్ ఫామ్, టాయిలెట్ బ్లాక్ మరియు సిట్టింగ్ గ్యాలరీ, పూజగది నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాలతో యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని తెలియచేసారు. అదేవిధంగా వాచ్ మాన్ రూమ్స్ మరియు పూజగది నిర్మాణ పనులు కూడా త్వరలో పూర్తిచేస్తామని అన్నారు. అంతిమయాత్రలో కూడా ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా స్మశానవాటికకు కావలిసిన అన్ని మౌలిక వసతులు చేకూర్చుతామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సమ్మారెడ్డి, జి.రవి, మల్లేష్, షౌకత్ అలీ మున్నా, ముజీబ్, అగ్రవాసు, మహేష్, సిద్దయ్య, ఎ.ఇ శ్రావణి, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మల్లాపూర్ డివిజన్ పరిధిలో డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





**ఉప్పల్, సెప్టెంబర్ 23 ( నమస్తే హైదరాబాద్):** మల్లాపూర్ డివిజన్ పరిధిలోని నెహ్రూనగర్ కాలనీ బ్లాక్ 3 లో 8.5 లక్షల రూపాయలతో, బ్లాక్ 2 లో 9.5 లక్షల రూపాయలతో, అశోక్ నగర్ కాలనీ లో 16 లక్షల రూపాయలతో భూగర్భ డ్రైనేజీ పనులకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మల్లాపూర్ డివిజన్లో డ్రైనేజీ సమస్య శాశ్వత పరిష్కారం కోసం అవసరమైన నూతన డ్రైనేజీ పైప్లైన్లు వేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు వెల్లడించారు.

ఈ కార్యక్రమంలో జలమండలి డిజిఎం సతీష్, స్థానిక నాయకులు, బస్తి వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఓల్డ్ మల్లాపూర్ లో డ్రైనేజీ సమస్య పరిష్కారానికి కృషి చేస్తాం

౧- మల్లాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కప్పర సాయికిరణ్ గౌడ్





**ఉప్పల్, సెప్టెంబర్ 23 ( నమస్తే హైదరాబాద్):** మల్లాపూర్ డివిజన్ పరిధి లోని ఓల్డ్ మల్లాపూర్ లో డ్రైనేజీ సమస్య పరిష్కరించేందుకు జలమండలి అధికారులతో కలిసి మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కప్పర సాయికిరణ్ గౌడ్ మంగళవారం పర్యటించారు. డ్రైనేజీ అవుట్ లెట్ లేని కారణంగా ఓల్డ్ మల్లాపూర్ లో దండిగి సమస్య తీవ్రంగా మారుతోందని వాటర్ బోర్డు ఏ ఈ శ్రీరాజ్ కు వివరించారు. శాశ్వత పరిష్కారం కోసం ఔట్లెట్ ఏర్పాటు చేయాలని కప్పర సాయికిరణ్ గౌడ్ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పరమేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి శాశ్వత పరిష్కారం కోసం కృషి చేస్తానని కాలనీవాసులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో మాజీ ఓబీసీ బొంగోని ఉమేష్ గౌడ్, మల్లాపూర్ ఎస్ సి. సెల్ అధ్యక్షులు మనోహర్, సాయి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జయంత్, జిఎస్. వినేష్ యాదవ్, మధు యాదవ్, బస్తీ వాసులు పాల్గొన్నారు.

# మాధారం లో ప్రభుత్వ పాఠశాలలో పెయింటింగ్ చేసిన ఎన్ఎస్ఎస్ విద్యార్థులు





**హైదరాబాద్, సెప్టెంబర్ 23 ( నమస్తే హైదరాబాద్):** ఎల్.ఎఫ్.డీసీ ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో జరుగుతున్న 7 రోజుల ప్రత్యేక శిబిరం 6వ రోజు కార్యక్రమానికి ఉస్మానియా విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ సెల్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఈ.విద్యాసాగర్ విచ్చేశారు. ఆయన ఎన్ఎస్ఎస్ జెండాను ఆవిష్కరించి విద్యార్థులను ప్రోత్సహించారు. మాజీ సర్పంచ్ యాదగిరి కూడా హాజరై విద్యార్థులను ఉత్సాహపరిచారు. ప్రధాన అతిథి ప్రొఫెసర్ విద్యాసాగర్ మాధారం ప్రభుత్వ పాఠశాలలో గోడల పెయింటింగ్ కార్యక్రమాన్ని ప్రారంభించగా, ఎన్ఎస్ఎస్ విద్యార్థి వాలంటీర్లు ఉత్సాహంగా పాల్గొని గోడల పెయింటింగ్ పూర్తి చేశారు. ఈ శిబిరాన్ని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ఎం.ప్రశాంత్ పర్యవేక్షణలో విజయవంతంగా కొనసాగిస్తున్నారు. ఎన్ఎస్ఎస్ సభ్యుడు నవీన్ విద్యార్థులతో కలిసి చురుకుగా పాల్గొంటున్నారు.

# బాండ్ లేకుండా విత్తన మొక్కజొన్న వేయరాదు వ్యవసాయఅధికారి

**నమస్తే హైదరాబాద్** పల్నాడు జిల్లా,దుర్గి మండలంలోని ఓబులుసునిపల్లి గ్రామలో జరిగిన పోలం పొలంపిలుస్తోది కార్యాక్రంలో మండలం వ్యవసాయ అధికారి మాట్లాడుతూ విత్తన మొక్కజొన్న వేసే ప్రతి రైతు కూడా తప్పని సరిగా కంపెనీ వద్ద నుండి బాండ్ తీసుకోవాలి అని తెలిపారు.బాండ్ తీసుకొని యెడల తరువాత విత్తనాల కొనుగోలు కానీ కంపెనీ వారు చెల్లించవలసిన డబ్బుల్లో వ్యత్యాసలు వున్నా పరిష్కరించుకోవడానికి వీలు అవుతుంది. కావున ప్రతి రైతు కూడా విరిగా కంపెనీ వారిని అడిగి తీసుకోవాల్సినదిగా కోరడమైనది. మొక్కజొన్న వేసే రైతులు చివరి దుక్కిలో డి.ఎ.పి,పొటాషియం, లేదా 28.28.0 పొటాషియం లేదా 14.35.14 ఆఖరి దుక్కిలో వేయవలెను. మండలంలోని కౌలు వేసే కౌలు రైతులు అందరు మీ సంబంధిత ఆర్ఎస్కె ను సంప్రదించి కౌలు రైతు కార్డు పొందగలరు. అలాగే ఖరీఫ్-2025 నకు సంబంధించి పంట వేసిన రైతులు అందరు కూడా పంట నమోదు కొరకు మీ సంబంధిత రైతు సేవ కేంద్రంను సంప్రదించగలరు.పంటనమోదు చేసుకోవడం వలన పంటను ప్రభుత్వం వారు ప్రకటించిన మద్దతు ధరకు తమ పంటను అమ్ముకొనుటకు తొడపడుతుంది.పంట నమోదు ప్రక్రియ ఈ నెల 30 తో గడువు ముగుస్తుంది కావున రైతులందరు కూడా పంట నమోదు చేసుకోవలసినదిగా కోరడమైనది. ఇటీవల కురిసిన వర్షాలకి సూక్ష్మ పోషకాల లోపం వస్తుంది కావున ఎకరారానికి మేగ్నీషియం సల్ఫేటు 1 కేజీ మరియు ఫార్ములా -4 250 %స్త్రఎ% పిచికారి చేయవలెను.

ఈ కార్యక్రమంలో దుర్గి మండల వ్యవసాయ అధికారి వారు,ఏ.ఈ.ఓ లు, వి.ఏ.ఏ లు,గ్రామ రైతులు పాల్గొన్నారు.



# పల్నాడు జిల్లా కలెక్టర్ ను కలిసిన ఆంధ్ర ప్రదేశ్ గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగాల రాష్ట్ర కమిటీ.








**నమస్తే హైదరాబాద్ :** పల్నా జిల్లా కలెక్టర్ శ్రీమతి కృతిక శుక్ల ను మంగళవారం ఆంధ్రప్రదేశ్ గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల ఐక్య కార్య చరణ కమిటీ రాష్ట్ర కన్వీనర్ పులిబండ్ల నరసింహారావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పులిబండ్ల నరసింహారావు మీడియాతో మాట్లాడుతూ గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులకు సంబంధించిన అనేక సమస్యలు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని అన్నారు. ప్రభుత్వం మా ఉద్యోగులతో చర్చలు జరపనిపక్షంలో ఒకటో తారీకు నిలుపుదలకు కూడా వెనకాడబోమని ఈ సందర్భంగా తెలియపరిచారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రం కలెక్టర్ కు ఇవ్వటం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ల వైస్ ప్రెసిడెంట్ కళ్యాణ్ బాబు సహచర ఉద్యోగులు కె చిన్న వెంకయ్య,ఎం మౌలాలి జి లక్ష్మీనారాయణ,డి శ్రీనివాసరావు బ్రహ్మయ్య,ఉదయ్ కిరణ్,శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# దసరా సెలవుల్లో పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలి - క్రైమ్ కౌంటర్ సీఈవో



**నమస్తే హైదరాబాద్ :** దసరా సెలవు సందర్భంగా పాఠశాల సెలవుగా ప్రకటించడంతో ఇంటి వద్ద ఉంటున్న పిల్లలను తగు జాగ్రత్తగా చూసుకోవలసిన బాధ్యత కుటుంబ సభ్యులు దేనిని క్రైమ్ కౌంటర్ సీఈవో కె వి ప్రసాద్ అన్నారు. మంగళవారం సీఈఓ మాట్లాడుతూ అకాలంగా కురుస్తున్న వర్షాలకు ఇప్పటికే చెరువులు, కుంటలు, వాగులు, కాలువలు నిండిపోయి ఉన్నాయని అన్నారు. ముఖ్యంగా కాలవలు ఐదు నుండి ఎనిమిది అడుగుల లోతులో నీళ్లు ఉధృతంగా ప్రవహిస్తున్న కారణంగా కాలవల వైపు పిల్లలను వెళ్ళనీయకుండా చూసుకోవాలని తల్లిదండ్రులను విన్నవించుకున్నారు. ఈత సరదాతో ఇంటి నుండి వెళ్లి చెరువుల్లో కాలవల్లో, కుంటల్లో ఎంతోమంది విద్యార్థులు మృతి చెందిన సంఘటనలు ఎన్నో జరిగాయని గుర్తు చేశారు. ఒకపక్క వర్షాలు మరోపక్క విష జ్వరాలు తాండవిస్తుండగా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. పిల్లల పట్ల ఎప్పటికప్పుడు తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని కోరారు.

# రెండవ రోజు గాయత్రి దేవిగా అలంకరణ



**నమస్తే హైదరాబాద్ :** దసరా శరన్నవరాత్రులు పురస్కరించుకొని మండల కేంద్రమైన పెద్దవడుగూరు బస్టాండ్ వద్దనున్న చౌడేశ్వరి దేవి దేవాలయం నందు రెండవ రోజు శరన్నవరాత్రులు ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేశారు ఈ సందర్భంగా విజయ దశమి, దసరాగా పిలవబడే ఈ పర్వదినం ముందు దేవిని అత్యంత భక్తిశ్రద్ధలతో పూజిస్తారని శరన్నవరాత్రుల్లో అమ్మవారిని ఒక్కోరోజు ఒక్కో రూపంలో అలంకరించి పూజిస్తారు చౌడేశ్వరి దేవి శరన్నవరాత్రులు అమ్మవారిని ఒక్కరోజు ఒక్క రూపంలో అలంకరించి పూజిస్తామని అన్నారు నవరాత్రుల్లో దేవిని పూజిస్తే పది జన్మల పాపాలు తొలగిపోతాయని ప్రగాఢ నమ్మకం. శరన్నవరాత్రులలో భాగంగా గాయత్రీ దేవి అలంకారంలో చౌడేశ్వరి దేవి దర్శనమిస్తుంది.

## 104 ను తనిఖీ చేసిన రీజనల్ మేనేజర్



**నమస్తే హైదరాబాద్ :**
నాణ్యమైన సేవలను ప్రజలకు అందించే విధంగా పనిచేస్తున్నాం రీజనల్ మేనేజర్ ఖలీం.
మండలం లోని ఫణిదం పీహెచ్సీ పరిధి లోని పెదమక్కెన గ్రామం 104 వెహికల్ ను మంగళవారం పల్నాడు జిల్లా రీజినల్ మేనేజర్ ఖలీం మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. గ్రామంలో ప్రజలకు 104 ద్వారా లభించే అన్ని రకాల వైద్య సేవలను పటిష్టంగా అమలు అయ్యే విధముగా చూడాలని అందులో భాగంగా 104 వాహనం లో డీఈవో విధులను రీజినల్ మేనేజర్ కలీం నిర్వహించి డేటా ఎంట్రీ ఆపరేటర్ పడుతున్న ఇబ్బందులను తెలుసుకొని వాటిని ఎదుర్కొనుటకు తగిన విధంగా సలహాలు సూచనలు ఇవ్వటం జరిగింది. 104 సేవలను మరింత పటిష్టంగా అందించే దానికి స్థానికుల నుండి సూచనలు సలహాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వము ద్వారా104 లో అందించే అన్ని వైద్య సేవలు కూడా ఉచితమని దీన్ని గ్రామాలలో ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డా. కవిత మరియు 104 జిల్లా మేనేజర్ విజయ్ కుమార్ సూపర్వైజర్ వై .దావీదు డీఈవో కె .సుధాకర్ డ్రైవర్ కోటేశ్వరరావు, ఏఎన్ఎం కె.భాగ్యలక్ష్మి , సిహెచ్ఓ రత్న ప్రభ, ఆశా వర్కర్లు పద్మ ,మరియమ్మ పాల్గొన్నారు.

## పలు విభాగాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎస్పీ



**నమస్తే హైదరాబాద్ :** పోలీస్ ప్రధాన కార్యాలయం నందు వివిధ విభాగాలను మంగళవారం ఎస్పీ ఉమామహేశ్వర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముఖ్యంగా బీసీఆర్ బి, ఎస్ సి, ఎస్ టి, ఎస్ సి సెల్ మరియు ఐటీ కోర్ ఫింగర్ ప్రింట్ తదితర విభాగాల సిబ్బందితో మాట్లాడి విధులు నిర్వహిస్తున్న తీరును ఎస్పీ అడిగి తెలుసుకున్నారు. పనితీరు మరింతగా మెరుగుపరుచుకోవాలని ఆయన సూచించారు. ఏ సమస్య ఉన్న వెంటనే తన దృష్టికి తీసుకురావాలని ఎస్పీ ఉమామహేశ్వర్ తెలియజేశారు.

## విపత్తులను ఎదుర్కోవటానికి సిద్ధంగా ఉండాలి



**నమస్తే హైదరాబాద్ :** మండలం లోని వెల్లటూరు, పెద్దపులివర్రు వంటి కరకట్ట ప్రాంతాలలో మంగళవారం కలెక్టర్ వినోద్ కుమార్ పర్యటించారు. వరద విపత్తు సమయంలో చేపట్టవలసిన సహాయ చర్యల గురించి ఆయన అధికారులకు సూచించారు. అందుబాటులో ప్రజల ను తరలించేందుకు బోట్లను సిద్ధంగా ఉంచాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. వరదలను దీటుగా ఎదుర్కోవాలని కలెక్టర్ వినోద్ కుమార్ తెలియజేశారు.

# కలసికట్టుగా పని చేద్దాం... జూబ్లీహిల్స్ లో విజయాన్ని సాధిద్దాం

### – శ్రీనగర్ డివిజన్ ఇంచార్జ్, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ రమణ
### – యూసఫ్ గూడ పార్టీ కార్యాలయంలో శ్రీనగర్ డివిజన్ బూత్ స్థాయి సన్నాహక సమావేశం





**హైదరాబాద్, సెప్టెంబర్ 23 ( నమస్తే హైదరాబాద్):** మనమందరం కలసికట్టుగా పని చేసి త్వరలో జరగనున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో విజయాన్ని సాధిద్దామని శ్రీనగర్ డివిజన్ ఇంచార్జులు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి , ఎమ్మెల్సీ రమణ లు అన్నారు. జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే, హైదరాబాద్ జిల్లా పార్టీ అధ్యక్షులు, స్వర్గీయ మాగంటి గోపీనాథ్ సతీమణి మాగంటి సునీత గోపీనాథ్ ప్రత్యక్ష పర్యవేక్షణలో మంగళవారం యూసఫ్ గూడలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శ్రీనగర్ కాలనీ డివిజన్ స్థాయి సన్నాహక సమావేశంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి బూత్ స్థాయి ఇంచార్జిలకు దిశా నిర్దేశం చేశారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో గులాబీ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్తతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతామని, మేము మీపై ఆజమాయిషి చేయడానికి రాలేదని, మీలో ఒకరిగా మీతో పాటు నడుస్తూ మాగంటి గోపీనాథ్ ఆశయాలను ముందుకు తీసుకువెళ్లి మాగంటి సునీతమ్మ విజయమే లక్ష్యంగా కలిసికట్టుగా ముందుకు సాగుదామని సూచించారు. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జూబ్లీహిల్స్ ఎన్నికను ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకోవడం జరిగిందన్నారు.
ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, డివిజన్ స్థాయి ముఖ్య నాయకులు, బూత్ స్థాయి నాయకులు, ఇంచార్జిలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# పల్నాడు కలెక్టరేట్ లోనీ ఎస్.ఆర్ శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో మంగళవారం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగిన నేషనల్ హైవేస్ సమీక్ష సమావేశం



**నమస్తే హైదరాబాద్)** నరసరావుపేట ( 23) పల్నాడు కలెక్టరేట్ లోనీ ఎస్.ఆర్ శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో మంగళవారం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగిన నేషనల్ హైవేస్ సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా ముఖ్య అతిథిగా హాజరయ్యారు.
ఈ సందర్భంగా నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా కలెక్టర్ కృత్తిక శుక్ల దృష్టికి జాతీయ రహదారి 544%ణ% యొక్క విభాగము వినుకొండ నుండి గుంటూరు వరకు (కి.మీ. 319౦700 నుండి కి.మీ. 405౦600 %–%85.30 కి.మీ. పొడవు) 2–లేన్ రహదారిని 4వరుసల రహదారి విస్తరణ చేపట్టినట్టు తెలియపరిచారు.ఈ అలైన్‌మెంట్ పల్నాడు జిల్లా (53.91 కిమీ), బాపట్ల జిల్లా(13.8 కిమీ) మరియు గుంటూరు జిల్లా (18.19 కిమీ) మీదుగా వెళుతుంది. విజయవాడ – గుంటూరు – తెనాలి పట్టణ సముదాయం చుట్టూ గ్రీన్ ఫీల్డ్ అలైన్‌మెంట్ (189.90 కి.మీ పొడవు) చుట్టూ ఔటర్ రింగ్ రోడ్డు ప్రాజెక్టును చేపట్టినారు. ఈ అలైన్‌మెంట్ ఏలూరు జిల్లా (18.760 కి.మీ), కృష్ణా జిల్లా (35.140 కి.మీ), ఎన్టీఆర్ జిల్లా (51.120 కి.మీ), గుంటూరు జిల్లా (64.950 కి.మీ) %ఃడ% పల్నాడు జిల్లా (19.930 కి.మీ) మీదుగా వెళుతుంది, గుంటూరు జిల్లాలో స్పర్స్ (2) (%ఱ%) చిన్నకాకాని (%చీ౧%–16లోని పశ్చిమ బైపాస్ చివరి) నుండి తెనాలి (17.5 కి.మీ) వరకు స్పర్ మరియు (%ఱఱ%) గుంటూరు నుండి నారకోడూరు (5.2 కి.మీ) వరకు 4–లేన్ స్పర్) వరకు ఉంటుంది. ఈ ప్రాజెక్టుకు 2938.80 హెక్టార్ల విస్తీర్ణం అవసరం.
ప్రస్తుతం, భూసేకరణ ప్రక్రియ మరియు %ణూ=% పురోగతిలో ఉన్నాయి అన్నారు.మొత్తం 6 బైపాసులు ప్రతిపాదించ బడ్డాయి అన్నారు.
ప్రాజెక్ట్ కోసం మొత్తం 344.31 హెక్టార్ల భూమి అవసరం. ప్రస్తుతం భూమి సేకరణ ప్రక్రియ మరియు విశదమైన ప్రాజెక్ట్ రిపోర్ట్ (%ణూ=%) తయారీ కొనసాగుతోంది.ఈ ప్రాజెక్టు తాత్కాలిక అంచనా వ్యయం రూ.2605 కోట్లు ఖర్చు అవుతుందని డి.ఈ. పి.
పార్వతీశం తెలిపారు. ఈ ప్రాజెక్టు యొక్క తాత్కాలిక అంచనా వ్యయం రూ.16310 కోట్లు అవుతుందని కలెక్టర్ కు చెప్పారు.ఈ పనులన్నీ త్వరితగతిన పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా వారికి సూచించారు.
ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ గనోరే, డి.ఆర్.ఓ ఏకా మురళి, ఆర్డీవోలు నరసరావుపేట మధులత,సత్తెనపల్లి రమాకాంత రెడ్డి, నరసరావుపేట రెవెన్యూ డివిజన్, సత్తనపల్లి రెవెన్యూ డివిజన్ తహశీల్దార్లు పాల్గొన్నారు.

# తుంగ భద్ర గంగ యాడికి రాయలచెరువు చెంతకు చేరి రైతు దాహం తీర్చునున్న గంగమ్మ...

### పరవల్లు తొక్కుతూ యాడికి బ్రాంచ్ కెనాల్ లోకి చేరిన తుంగభద్ర జలాలు..
### రైతులకు కోరిక నెరవేర్చిన ఎమ్మెల్యే జెసి అస్మిత్ రెడ్డి...






**నమస్తే హైదరాబాద్ :** తాడపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి చేతుల మీదుగా యాడికి రాయలచెరువు కాలువలకు నీరు విడుదల చేయడం జరిగింది.60 రోజులు ముందుగానే పి ఏ బి ఆర్ నార్త్ కెనాల్ నుండి నీరు విడుదల చేయడంతో రైతుల హర్షాతిరేకాల మధ్య నీటిని విడుదల చేశారు. మంగళవారం పీఏబీఆర్ నార్త్ కెనాల్ నుండి యాడికి బ్రాంచ్ కెనాల్ కు నీటిని విడుదల చేసిన తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే జెసి ప్రభాకర్ రెడ్డి నార్త్ కెనాల్ నుండి 250 క్యూసెక్కులు క్రిష్టిపాడు రెగ్యులేటర్ వద్దకు చేరి అక్కడి నుండి మూడు భాగాలుగా విడిపోయి రాయల చెరువు, యాడికి కెనాల్ మరియు పెండేకల్ రిజర్వాయర్ కు చేరుతాయి. ఈ నీరు రావడం వల్ల భూగర్భ జలాలు పెరిగి రైతులకు ఎంతగానో ఉపయోగపడతాయి.ఈ సందర్భంగా నిత్యం కాలువలు మీద శ్రమించే లస్కర్ వీరాంజనేయులు ని జెసి ప్రభాకర్ రెడ్డి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పెద్దవడుగూరు, చిన్నవడుగురు దివాకర్ రెడ్డి, నాగేష్ రెడ్డి,గంగరాజు, బాలిరెడ్డి, కేశవరెడ్డి, గంగరాజు, హరినాథ్ రెడ్డి, స్టేట్ కన్వీనర్ అరికటిక హరికృష్ణ రావు, పుప్పా సర్పంచ్ విదేవేంద్ర , చైర్మన్ రాజారెడ్డి, డిస్ట్రిబ్యూటరీ రవి శేఖర్,తెలికి శ్రీరాములు,టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు,

---

**నమస్తే హైదరాబాద్ :** వినుకొండ నియోజకవర్గం, బొల్లాపల్లి మండలం, వెల్లటూరు గ్రామం %ూజ% ఎస్ సి కాలనీ లో 65 సంవత్సరాల వృద్ధులు మేడేపల్లి కోటయ్య, పాపమ్మ అరుంధతి సేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం చేయడం జరిగింది. 50 %న్త్ర% కె జి లు బియ్యం, నిత్యవసర సరుకులు, కూరగాయలు పంపిణీ చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో అరుంధతి సేవ ఫౌండేషన్ అధ్యక్షులు దాసరి కోటేశ్వరరావు మాట్లాడుతూ ఈ ఫౌండేషన్ ద్వారా గత 15 సంత్సరాల నుండి పేద ప్రజలకు సహాయం చేయడం జరుగుతుంది అని మాట్లాడుతూ భవిష్యత్తులో అనేక సేవా కార్యక్రమాలు చేస్తాము అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఈ సంఘం ఉపఅధ్యక్షులు గర్నెపూడి ఈశ్వరయ్య, సెక్రటర్ కట్టెంపూడి బర్న, ఈ సంఘం జాయింట్ సెక్రేటరు శిఖా రామయ్య, ట్రెజరర్ గుంజరి పున్నయ్య, శిఖా కోటేశ్వరరావు, నాలేగపల్లి నాగయ్య, పత్రా లింగయ్య, కడియం మరియబాబు, బిజినేపల్లి బాబురావు, నంబూరి చెన్నూరి చంద్రమౌళి, రెడ్డిబోయిన చంద్రయ్య, దాసరి చక్రవర్తి, మేడేపల్లి చిన్నరామయ్య, తరితరులు పాల్గొన్నారు.



## 50 సంవత్సరాల నాటి సమస్యకు పరిష్కారం!



**నమస్తే హైదరాబాద్ :** చల్లారెడ్డి పాలెం గ్రామంలో 50 సంవత్సరాల నాటి రోడ్డు సమస్యకు విముక్తి కలిగిందని గ్రామానికి చెందిన పలువురు ప్రజలు మంగళవారం తెలియజేశారు. గతంలో రోడ్డు లేక ఇబ్బందులు పడ్డామని, వర్షాకాలంలో గుంటలలో నడిచామని చెప్పారు. అయితే ఇప్పుడు ఎమ్మెల్యే మద్దులూరి మాల కొండయ్య సహకారంతో టిడిపి అధ్యక్షులు కీర్తి పూర్ణ ఆధ్వర్యంలో రోడ్లు వేయటం సంతోషంగా ఉందని వారు ఆనందం వ్యక్తం చేశారు. కీర్తి పూర్ణ వంటి నాయకుడు తమకు అందుబాటులో ఉండటం అభినందనీయమని వారు హర్షం వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో కీర్తి పూర్ణ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య వెన్నంటే నడుస్తామని వారు స్పష్టం చేశారు.

## ఒప్పిచర్లలో అనారోగ్యంతో పల్ఛూరి ఏమెలమ్మ మృతి

**వారి కుటుంబాన్ని పరామర్శించి 10వేలు ఆర్థిక సహాయం అందించిన రాష్ట్ర వాణిజ్య విభాగ ప్రధాన కార్యదర్శి పంగులూరి పుల్లయ్య**



**నమస్తే హైదరాబాద్ :** మండలంలోని ఒప్పిచర్ల గ్రామం ఎస్సీ కాలనీకి చెందిన పల్చూరి రూబెన్(లేటు) భార్య ఏమెలమ్మ మాజీ టీడీపీ వార్డు నంబర్ సోమవారం రాత్రి మృతి చెందింది విషయం తెలుసుకున్న టీడీపీ నాయకులు మృతదేహానికి నివాళి అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదేశాల మేరకు మృతుని కుటుంబానికి 10 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గంగనపల్లి పుష్పలత శివరావు, చిరుమామిళ్ళ శ్రీను, పంగులూరి లక్ష్మయ్య, కొండపల్లి అప్పారావు, పల్చూరి చిన్నెలు, కేతిపల్లీ మరియదాసు, రమేష్, చార్లెస్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవారి భక్తులకు టీటీడీ మరో గుడ్ న్యూస్



**నమస్తే హైదరాబాద్ :** శ్రీవారి భక్తులకు టీటీడీ మరో గుడ్ న్యూస్ చెప్పింది. తిరుమల శ్రీవారి దర్శనానికి వెళ్లే సామాన్య భక్తుల వసతి కష్టాలను తీర్చబోతోంది. భక్తుల కోసం వెంకటాద్రి నిలయం పేరుతో మరో వసతి గృహాన్ని అందుబాటులోకి తెస్తోంది. ఈ వెంకటాద్రి నిలయం %ూాజ%-5 బిల్డింగ్‌ను బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఎల్లుండి సీఎం చంద్రబాబు ప్రారంభించనున్నారు. దీనికి సంబంధించి టీటీడీ భారీ ఏర్పాట్లు చేస్తోంది.తిరుమల శ్రీవారిని దర్శనానికి ప్రతిరోజ దాదాపు 90 వేల భక్తుల వరకు వస్తుంటారు. అయితే.. 50 వేల మంది భక్తులకు మాత్రమే తిరుమల కొండపై వసతి లభిస్తోంది. మిగతావారు తిరుమలలో అందుబాటులోనున్న గెస్ట్ హౌస్‌లు, యాత్రికుల వసతి గృహాలు, మఠాల్లో సేద తీరుతున్న పరిస్థితులు ఉన్నాయి. దీంతో.. తిరుమల కొండకు వచ్చే భక్తుల వసతి సమస్యను తీర్చేందుకు టీటీడీ వెంకటాద్రి నిలయం %ూాజ%-5 పేరుతో మరో అదనపు బిల్డింగ్‌ను నిర్మించింది.

ఇక.. 2018లో 102 కోట్ల రూపాయలతో వెంకటాద్రి నిలయం వసతి సముదాయం ప్రాజెక్టును చేపట్టింది. 5 అంతస్తుల్లో రెండు బ్లాక్‌లుగా నిర్మించిన వెంకటాద్రి నిలయంలో కొత్తగా 4 వేల మంది భక్తులకు వసతి కల్పించబోతోంది. 1500 మంది భోజనం చేసేలా రెండు అతిపెద్ద డైనింగ్ హాల్స్.. ప్రతి అంతస్తులో 2 ఆర్వో ఫిల్టర్ వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేసింది. అలాగే.. 16 డార్మెంటరీ హాల్స్, 2500 లగేజీ లాకర్లు అందుబాటులోకి తెచ్చింది. 216 మరుగుదొడ్లు, 216 స్నానపు గదులను నిర్మించింది. తిరుమలలోని ఆర్టీసీ బస్టాండ్‌కు దగ్గరలోనే భక్తులకు అందుబాటులో ఉండేలా నిర్మాణం

## మొక్కల పెంపకం మానవ మనుగడకు ఎంత ఉపయోగకరం.










**నమస్తే హైదరాబాద్ :** మొక్కలు పెంపకం మానవ మనుగడకు ఎంత ఉపయోగకరం జీవనాధారణ ఆక్సిజన్ ఉత్పత్తి ఆహార భద్రత వాతావరణ మార్పులకు మొక్కలు పెంపకం ఎంతో ఉపయోగపడుతుందని ఫారెస్ట్ రేంజర్ డి.వెంకటరమణ అన్నారు. రాజుపాలెం మండలం దేవరంపాడు గ్రామం నేతి వెంకన్న స్వామి ఆలయం సమీపంలో రెండు సంవత్సరాల క్రితం ఫారెస్ట్ అధికారులు నూతనంగా ఏర్పాటుచేసిన నగర వన పార్కులో మంగళవారం ఘనంగా మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు.

ఈ సందర్భంగా వెంకటరమణ మాట్లాడుతూ మొక్కలు పెంపకం వలన జీవనాధారమైన ఆక్సిజన్ ఉత్పత్తి ఆహార భద్రత వాతావరణ మార్పులకు పెంపకం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. అవశ్యకత జీవనాధారమైన ఆక్సిజన్ ఉత్పత్తి ఆహార భద్రత పర్యావరణం వాతావరణ మార్పులకు మొక్కలు చాలా ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు.అనంతరం ఫారెస్ట్ డిఆర్ఓ బి బిఎల్ నాయుడు మాట్లాడుతూ మొక్కలు వ్యాధి నిరోధకత కలిగిన పంటలు అభివృద్ధి మరియు అధిక అభివృద్ధికి వంటి అనేక కారణాలపై ఆధారపడి ఉందని మొక్కలు ఆక్సిజన్ అందించడమే కాకుండా కకాలుష్యాన్ని తగ్గించి ఆహారాన్ని అందిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ డిఆర్ఓ మేరీ కుసుమల కుమారి గుండ్లపల్లి బీట్ ఆఫీసర్ ఎం శ్యాంకుమార్ ఉసేనయ్య పిఎస్ఆర్ కాలేజీ విద్యార్థిని విద్యార్థులు దీనమ్మ రూరల్ డెవలప్మెంట్ చిల్డ్రన్ హోమ్ విద్యార్థులు రైతులు గ్రామస్తులు, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# స్నేహితుడిని అతి కిరాతకంగా హత్య చేసిన కేసును ఛేదించిన యడ్లపాడు పోలీసులు

## ముగ్గురు నిందితుల అరెస్ట్



**నమస్తే హైదరాబాద్ :** చిలకలూరిపేట పోలీసులు,రూరల్ సర్కిల్ పోలీసులు ఒక క్రూరమైన హత్య కేసును ఛేదించి ముగ్గురు నిందితులను అరెస్ట్ చేశారు.స్నేహితుడిని అతి కిరాతకంగా చంపిన ఈ కేసులో నిందితులు చాకచక్యంగా చిక్కారు. ఈ కేసును ఛేదించిన పోలీసులను పల్నాడు జిల్లా ఎస్పీ గారు అభినందించారు.

ఘటన వివరాలు

యడ్లపాడు మండలంలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం కాలువలో కాలుతూ ఉందని ది.25.06.2025 వ తేదీ ఉదయం సుమారు 9 గంటల సమయంలో యడ్లపాడు పోలీసులకు సమాచారం అందింది. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. దర్యాప్తులో భాగంగా ఆ మృతదేహం తాడిబోయిన గోపి (32) అనే వ్యక్తిదని గుర్తించారు.గోపి గతంలో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేసేవాడని, తరువాత సినిమా రంగంలోకి వచ్చి 'సిలిస్టియాన్ క్రియేషన్స్' అనే బ్యానర్‌తో షార్ట్ ఫిల్మ్‌లు,వెబ్ సిరీస్‌లు తీసేవాడని తెలిసినట్లు, 'మిషన్ మంగళాద్రి' అనే వెబ్ సిరీస్ కూడా తీయడం మొదలు పెట్టినట్లు,గోపికి ఇమ్రాన్ అనే వ్యక్తి అక్క అఫ్రిన్ ద్వారా పరిచయం అయినట్లు, అఫ్రిన్, గోపి సన్నిహితంగా ఉండేవారని, అలాగే ఇమ్రాన్ ప్రేమిస్తున్న అమ్మాయిని కూడా గోపి వేధించడంతో వారిద్దరి మధ్య మనస్పర్థలు వచ్చినట్లు, ఈ కారణంతో గోపిని చంపి అతని డబ్బును కాజేయాలనే ఉద్దేశంతో ఇమ్రాన్ పథకం పన్నినట్లు, ఇందుకు తన స్నేహితులైన షేక్ రియాజ్, ఖాజా మొహిద్దిన్‌ల సహాయం కోరాడు.

హత్య ప్లాన్

జూన్ 24, 2025న మధ్యాహ్నం సుమారు 2 గంటల సమయంలో గోపిని గుంటూరులోని ఇమ్రాన్ అద్దె గదికి రమ్మని ఫోన్ చేసి పిలిపించారు. అక్కడ ప్లాన్ ప్రకారం ముగ్గురూ కలిసి గోపి తలపై రాడ్ తో కొట్టినట్లు,ఆ తరువాత మెడకు తాడు బిగించి గొంతు నులిమి చంపేసినట్లు,హత్య అనంతరం మృతదేహాన్ని కారు కవరు,ప్లాస్టిక్ కవర్ లో చుట్టి తాడుతో కట్టి గోపి కారు డిక్కీలో వేసుకుని చిలకలూరిపేట కు వచ్చినట్లు, అక్కడ పెట్రోల్ బంకులో పెట్రోల్ కొని గుంటూరు వైపు వెళ్లే మార్గంలో యడ్లపాడు వద్ద నిర్మానుష్యంగా ఉన్న సర్వీసు రోడ్డు పక్కన ఉన్న సిమెంట్ కాలువలో గోపి మృతదేహాన్ని వేసి నిప్పంటించారు.నిందితుల అరెస్ట్ఈ కేసులో ఎటువంటి ఆధారాలు లేకపోయినా, పల్నాడు జిల్లా ఎస్పీ కృష్ణారావు ఆదేశాల మేరకు,అదనపు ఎస్పీ పర్యవేక్షణలో చిలకలూరిపేట రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్

బి. సుబ్బానాయుడు ఆధ్వర్యంలో దర్యాప్తు ప్రారంభించారు. సాంకేతిక ఆధారాల సహాయంతో ముగ్గురు నిందితులను ఎడ్లపాడు మండలం, ఎన్ఎస్ఎల్ టెక్స్‌టైల్స్ వద్ద సెప్టెంబర్ 22, 2025 సాయంత్రం 6.45 గంటలకు అరెస్ట్ చేయడం జరిగింది.

నిందితుల నుంచి హత్యకు ఉపయోగించిన రాడ్, గోపికి చెందిన %ఎ×ూ% ఫోన్, ఏటీఎం కార్డులు, రూ.12,000 నగదు, అలాగే నిందితులు ఉపయోగించిన వాహనం స్వాధీనం చేసుకున్నారు.ఈ కేసును చాకచక్యంగా ఛేదించిన చిలకలూరిపేట రూరల్ సీఐ శ్రీ బి. సుబ్బానాయుడుతో పాటు కేసు దర్యాప్తులో సహకరించిన ఎస్సై శ్రీ టి. శివ రామకృష్ణ, ఏఎస్సై సుబ్బారావు, ఏఎస్సై రోసిబాబు, హెచ్‌సీ శ్రీధర్, హెచ్‌సీ దేవరాజ్, పీసీలు ఇర్మియ, రాజేష్,రత్న కిషోర్, హెచ్‌జీలు సాంబ, మధుబాబు లను జిల్లా ఎస్పీ అభినందించారు.

## ఒక అల్పపీడనం నడుస్తోంది.. మరోటి వస్తోంది.. ఏపీకి దబిడి దిబిడే

ఉత్తర ఒడిశా, వాయువ్య బంగాళాఖాతంలో అల్పపీడనం కేంద్రీకృతమై ఉందని, దీని అనుబంధంగా ఉపరితల ఆవర్తనం సముద్ర మట్టానికి సగటున 7.6 కి.మీ ఎత్తులో కొనసాగుతున్నది రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ వెల్లడించారు. ఉపరితల ఆవర్తనం నుండి మరొక ద్రోణి విస్తరించి ఉందని తెలిపారు. గురువారం(సెప్టెంబర్25)నాటికి తూర్పుమధ్య, ఆనుకుని ఉన్న ఉత్తర బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని వెల్లడించారు. ఇది పశ్చిమ-వాయువ్య దిశగా కదులుతూ శుక్రవారం(సెప్టెంబర్ 26) దక్షిణ ఒడిశా-ఉత్తరాంధ్ర తీరాల్లో వాయువ్య, దానిని ఆనుకుని ఉన్న పశ్చిమమధ్య బంగాళాఖాతంలో వాయుగుండంగా బలపడే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఇది శనివారం(సెప్టెంబర్ 27) దక్షిణ ఒడిశా %-% ఉత్తరాంధ్ర తీరాలను దాటే అవకాశం ఉందని ఎండీ ప్రఖర్ జైన్ వివరించారు. వీటి ప్రభావంతో ఆదివారం వరకు అక్కడక్కడ పిడుగులతో కూడిన భారీ వర్షాలు, విస్తృతంగా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు.

శుక్ర, శనివారాల్లో కోస్తాలో పలుచోట్ల అతిభారీ వర్షాలు, రాయలసీమలో అక్కడక్కడ భారీవర్షాలు పడే అవకాశం ఉందని తెలిపారు. పిడుగులతో కూడిన భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇప్పటి నుంచే రైతులు వ్యవసాయ పనుల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గురువారం నుంచి ఆదివారం వరకు మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్ళరాదన్నారు.




బుధవారం(24-09-2025): శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురంమన్యం, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో కొన్నిచోట్ల పిడుగులతో కూడిన మోస్తరు నుంచి భారీ వర్షాలు, మిగతా జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు.

## వేటపాలెం ఎమ్మార్వో గా బాధ్యతలు స్వీకరణ

**నమస్తే హైదరాబాద్ :**వేటపాలెం ఎమ్మార్వో గా మంగళవారం గీత నూతనంగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది ఆమెకు ఘనంగా స్వాగతం పలికి అభినందించారు. అనంతరం ఎమ్మార్వో గీత మాట్లాడుతూ రెవెన్యూ పరంగా ప్రజలకు ఏ సమస్య ఉన్న వెంటనే పరిష్కరిస్తానని చెప్పారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందిస్తానని ఆమె తెలియజేశారు. భూ సమస్యలను పారదర్శకంగా పరిష్కరిస్తానని ఎమ్మార్వో గీత పేర్కొన్నారు.




# సినిమా



## ఇలా తగులుకున్నారేంట్రా..! ట్రెండింగ్‌లో బాయ్ కాట్ సాయి పల్లవి !

నేచురల్ బ్యూటీ సాయి పల్లవి క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఈ ముద్దుగుమ్మ చేసింది తక్కువ సినిమాలే అయినా విపరీతమైన క్రేజ్ సొంతం చేసుకుంది. అలాగే స్టార్ హీరోలకు సమానంగా ఫ్యాన్ ఫాలోయింగ్ కూడా ఏ అమ్మడి సొంతం. తెలుగులో ఈ బ్యూటీని తెలుగులో లేడీ పవర్ స్టార్ అని ముద్దుగా పిలుస్తుంటారు. ప్రేమమ్ సినిమాతో మలయాళీ చిత్రపరిశ్రమలోకి ఎంట్రీ ఇచ్చింది. మొదటి చిత్రంతోనే ఊహించని క్రేజ్ సొంతం చేసుకుంది. ఆ తర్వాత ఫిదా సినిమాతో తెలుగు తెరకు పరిచయమైంది. దీంతో తెలుగు, తమిళం, మలయాళంలో వరుస సినిమా ఆఫర్స్ అందుకుంటూ అతి తక్కువ సమయంలోనే స్టార్ హీరోలను మించి ఫాలోయింగ్ సంపాదించుకుంది.ఇటీవలే తండేల్ సినిమాతో భారీ విజయాన్ని అందుకుంది. అక్కినేని నాగచైతన్య హీరోగా నటించిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద రూ.100 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టింది. ప్రస్తుతం హిందీలో రామాయణం చిత్రంలో నటిస్తుంది. ఈ సినిమాలో సాయి పల్లవి సీత పాత్రలో నటిస్తుండగా.. రాముడిగా రణభీర్ కపూర్ కనిపించనుంది. ఇదిలా ఉంటే సాయి పల్లవి ఎలాంటి స్కిన్ షో చేయకుండా కేవలం నటనకు ప్రాధాన్యత ఉన్న పాత్రలు చేస్తూ మంచి ఫ్యాన్స్ ను సొంతం చేసుకుంది.ఇదిలా ఉంటే తాజాగా సాయిపల్లవికి సంబంధించిన కొన్ని ఫోటోలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. ఎలాంటి గ్లామరస్ రోల్స్ చేయని సాయి పల్లవి సోషల్ మీడియాలోనూ బ్యూటీ ఫుల్ ఫోటోలను పంచుకుంటూ ఉంటుంది. తాజాగా సాయి పల్లవి బికినీ ఫోటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఈ ఫోటోల్లో సాయి పల్లవి గ్లామరస్ గా కనిపించడంతో అభిమానులు ఒక్కసారిగా షాక్ అవుతున్నారు. ఎప్పుడు నిండుగా కనిపించే సాయి పల్లవి ఇప్పుడు బికినిలో కనిపించడంతో అందరూ షాక్ అవుతున్నారు. మరి ఈ ఫోటోలు నిజమేనా.? లేక ఏఐ మాయ అన్నది తెలియాల్సి ఉంది. అయితే ఇప్పుడు సాయి పల్లవి పై కొందరు సీరియస్ అవుతున్నారు. సాయి పల్లవి రామాయణం సినిమాలో నటిస్తున్న విషయం తెలిసిందే. ఇప్పుడు బికినిలో ఫోటోలకు ఫోజులిచ్చిన సాయి పల్లవిని రామాయణం నుంచి తొలగించాలని కొందరు డిమాండ్ చేస్తున్నారు. ఈ క్రమంలోనే బాయ్ కాట్ సాయి పల్లవి అనే ట్యాగ్ ను ట్రెండ్ చేస్తున్నారు. దీని పై సాయి పల్లవి ఎలా స్పందిస్తుందో చూడాలి.






## బచ్చలికూర ఆరోగ్య ప్రయోజనాలు తెలిస్తే అస్సలు వదులుకోరు!

ఆకుకూరల్లో బచ్చలి కూరకి ప్రత్యేకమమైన స్థానం ఉంది. దీనిలో పోషకాలతో పాటు అనేకరకాల ఆరోగ్య ప్రయోజనాలు నిండివున్నాయి. ఈ బచ్చలి కూరలో రెండు రకాలు ఉన్నాయి. తీగబచ్చలి, కాడబచ్చలి. ఎక్కువగా కాడబచ్చలి మనకి దొరుకుతుంది. తీగబచ్చలిని ఇంటి పెరట్లోకూడా పెంచుకోవచ్చు. ఈ కూరలో విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. ఈ ఆకుకూర తినడం వల్ల శరీరానికి ఎలాంటి లాభాలు కలుగుతాయి..? దీనివల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలేంటో ఇక్కడ చూద్దాం%ౌ

%ఇందులో సెలీనియం, నియాసిన్ , ఒమేగా 3ఫ్యాటీ యాసిడ్లు పుష్కలంగా ఉండటం వల్ల మెదడు, నరాల ఆరోగ్యానికి మంచిది. బచ్చలి ఆహారంలో చేర్చుకోవటంవల్ల చర్మానికి కొత్త మెరుపును ఇస్తుంది. బచ్చలి ఆకు రసానికి చెంచాడు తేనె కలిపి ప్రతిరోజూ తీసుకుంటే రక్తహీనత సమస్య తగ్గుతుంది. బరువు తగ్గాలనుకునేవారు బచ్చలి కూరను రోజువారీ ఆహారంలో భాగంగా చేసుకోవాలి. బచ్చలి ఆకులను కందిపప్పుతో తింటే గర్భిణీలు ఎదుర్కొనే మలబద్ధకం సమస్య తగ్గుతుంది. బచ్చలికూర శరీరంలోని వేడిని తగ్గిస్తుంది.. కొన్ని ఆకులు నూరి కణతకు పెడితే.. తలలోని వేడి కూడా తగ్గుతుంది.

బచ్చలి కూరలో పొటాషియం, మెగ్నీషియం పుష్కలంగా ఉంటాయి. ఇవి రక్తపోటును తగ్గించడానికి గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి సహాయపడతాయి. బచ్చలి కూరలో విటమిన్ ఎ, లుటీన్ పుష్కలంగా ఉంటాయి, ఇవి కంటి ఆరోగ్యానికి ముఖ్యమైనవి. బచ్చలి కూరలో విటమిన్ ఎ, సి పుష్కలంగా ఉంటాయి. ఇవి చర్మం, జుట్టు ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి సహాయపడతాయి. బచ్చలి కూరలో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడతాయి.

మూత్రవిసర్జనలో సమస్యలు ఉన్నవారు రోజూ బచ్చలికూర కషాయాన్ని తీసుకుంటే మంచి ఫలితం ఉంటుంది. మూత్ర పిండాల్లో రాళ్లు ఏర్పడకుండా కాపాడుతుంది. బచ్చలి ఆకుల రసాన్ని కాలిన పుండ్ల మీద పెడితే పుండ్లు తగ్గుతాయి. పచ్చకామెర్లు వచ్చి తగ్గాక బచ్చలి కూర తింటే త్వరగా కోలుకుంటారు. దీంతో తరచుగా వచ్చే దగ్గు, పైత్యం, అతిదాహం సమస్యలు తీరతాయి. కీళ్లనొప్పుల సమస్యలు, పైల్స్ సమస్యలు, శరీరంలో కొవ్వు తగ్గడానికి బచ్చలికూర మంచి ఆహారం. అదే విధంగా బచ్చలి ఆకులను రోజుకు రెండు పూటలా నమిలి మింగుతూ ఉంటే నాలుక మీద ఏర్పడే పొక్కులు తగ్గిపోతాయి.



## ఈ 7 మందికి తమలపాకు ఆకు ఒక వరం.. వారి సమస్యలకు లక్ష్మణ రేఖ..!

తమలపాకు.. మనందరికీ తెలిసిందే.. దాదాపుగా అందరూ ఏదో ఒక సందర్భంలో ఈ ఆకును ఉపయోగిస్తుంటారు. పూజలు, శుభకార్యాలు, కిల్లీ వంటి సందర్భంలో విరివిరిగా వాడుతుంటారు. కానీ తమలపాకులో అనేక ఔషధ గుణాలు కూడా ఉన్నాయని చాలా కొద్దిమందికి మాత్రమే తెలుసు. ఇది యాంటీ బాక్టీరియల్, యాంటీ ఇన్ఫ్లమేటరీ, జీర్ణ లక్షణాలను కలిగి ఉంది. ఇవి నిజంగా ఆరోగ్యానికి ఒక వరం. మరీ ముఖ్యంగా ఇది ఈ 7 మందికి చాలా ప్రయోజనకరంగా ఉంటుందని ఆయుర్వేద ఆరోగ్య నిపుణలు చెబుతున్నారు. ఎవరీ తమలపాకు దివ్యౌషధంగా చెబుతారో ఇక్కడ చూద్దాం..జీర్ణ సమస్యలు ఉన్నవారు: గ్యాస్, మలబద్ధకం లేదా ఆమ్లత్వంతో బాధపడేవారికి తమలపాకు చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. ఇది జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తుంది. కడుపులో అసౌకర్యాన్ని తగ్గిస్తుంది.

మధుమేహ వ్యాధిగ్రస్తులు: తమలపాకులు రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడతాయి. పరిశోధన ప్రకారం, వీటిని తీసుకోవడం మధుమేహ రోగులకు ప్రయోజనకరంగా ఉంటుంది.శ్వాసకోశ సమస్యలు ఉన్నవారు: తరచుగా దగ్గు, జలుబు లేదా శ్వాస ఆడకపోవుటతో బాధపడేవారికి, తమలపాకు ఒక ప్రభావవంతమైన నివారణ. ఇది శ్లేష్మం సన్నబడటానికి, గొంతు క్లియర్ చేయడానికి సహాయపడుతుంది.ఎప్పుడూ అలసటగా ఉండేవారికి : తమలపాకులను తినడం వల్ల శరీరంలో శక్తి పెరుగుతుంది. ఇది అలసట, బలహీనతను తగ్గించడంలో సహాయపడుతుంది. శరీరాన్ని చురుకుగా ఉంచుతుంది.

ఎముకలు, కీళ్ల నొప్పులు: ఆర్థరైటిస్ లేదా కీళ్ల నొప్పులతో బాధపడేవారికి, తమలపాకు ఒక వరం లాంటిది. దీని ఔషధ గుణాలు మంట, నొప్పిని తగ్గించడంలో సహాయపడతాయి.

నోటి దుర్వాసన: తమలపాకులో యాంటీ బాక్టీరియల్ లక్షణాలు పుష్కలంగా ఉన్నాయి. దీనిని నమలడం వల్ల దుర్వాసన తొలగిపోతుంది. దంతాలు, చిగుళ్ళు బలపడతాయి. చర్మ సమస్యలు: చర్మపు దద్దుర్లు లేదా ఇన్ఫెక్షన్లు ఉన్నవారికి తమలపాకు ప్రయోజనకరంగా ఉంటుంది. దీని శోథ నిరోధక లక్షణాలు చర్మపు మంట, దురదను తగ్గిస్తాయి.

## ఆసియా కప్ నుంచి బ్యాడ్ న్యూస్.. కీలక మ్యాచ్‌కు ముందు గాయపడిన కెప్టెన్..

ఆసియా కప్‌లో సెప్టెంబర్ 24న భారత్, బంగ్లాదేశ్ తలపడనున్నాయి. ఈ మ్యాచ్ రెండు జట్లకు కీలకం. ఎందుకంటే, విజేత ఫైనల్‌కు చేరుకునే అవకాశం ఉంది. అయితే, ఈ మ్యాచ్‌కు ముందే బంగ్లాదేశ్ జట్టుకు పెద్ద ఎదురుదెబ్బ తగిలింది. బంగ్లాదేశ్ కెప్టెన్ లిట్టన్ దాస్ గాయపడినట్లు నివేదికలు సూచిస్తున్నాయి. ఐసీసీ అకాడమీ గ్రౌండ్‌లో ప్రాక్టీస్ సమయంలో అతనికి వెన్నునొప్పి వచ్చింది. బ్యాటింగ్ చేస్తున్నప్పుడు, షాట్ ఆడుతున్నప్పుడు దాస్ వెన్ను కండరాలకు నొప్పి రావడంతో అతను నేలపై పడిపోయాడు. లిట్టన్ దాస్ తదనంతరం బ్యాటింగ్ ఆపేశాడు.

లిట్టన్ దాస్ ఆడతాడా?

లిట్టన్ దాస్ గాయం తీవ్రత ఇంకా తెలియలేదు. కానీ, స్క్వేర్ కట్ షాట్ ఆడుతున్నప్పుడు అతని ఎడమ గజ్జల్లో గాయమైంది. ఆ తర్వాత జట్టు ఫిజియో బయాజిద్ ఉల్ ఇస్లాం చికిత్స చేయించుకున్నాడని నివేదికలు సూచిస్తున్నాయి. అతని పరిస్థితి ఇలాగే కొనసాగడంతో, అతను ప్రాక్టీస్ సెషన్ నుంచి వైదొలిగాడు. అయితే, లిట్టన్ దాస్ భారత్‌తో జరిగే మ్యాచ్‌లో ఆడగలడా? లిట్టన్ దాస్ తదుపరి మ్యాచ్‌కు పూర్తిగా కోలుకుంటున్నట్లు మంగళవారం %దీజదీ% అధికారి ఒకరు క్రిక్‌బజ్‌తో అన్నారు. అతను బాగానే ఉన్నట్లు కనిపిస్తున్నాడు. కానీ, అతని గాయం ఎంతవరకు ఉందో వైద్య పరీక్షల తర్వాత మాత్రమే నిర్ణయించనున్నారు. లిట్టన్ దాస్ భారత్‌తో జరిగే మ్యాచ్‌కు దూరమైతే, అది బంగ్లాదేశ్‌కు పెద్ద దెబ్బ అవుతుంది.

ఆసియా కప్‌లో లిట్టన్ దాస్ ప్రదర్శన..

ప్రస్తుత ఆసియా కప్‌లో లిట్టన్ దాస్ 29.75 సగటుతో 119 పరుగులు చేశాడు. అతని స్ట్రైక్ రేట్ 129.34గా ఉంది. అతను కెప్టెన్, వికెట్ కీపర్‌గా కనిపిస్తున్నాడు. లిట్టన్ ఆడకపోతే, అతని స్థానంలో జట్టును ఎవరు నడిపిస్తారనే ప్రశ్న బంగ్లాదేశ్‌కు పెద్ద ఆందోళన కలిగిస్తుంది. ఈ ఆసియా కప్‌లో ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోని టోర్నమెంట్‌లో అత్యుత్తమ జట్టు అయిన భారత్‌తో తలపడుతున్నందున ఈ ఆందోళన చాలా ముఖ్యమైనది.




## ఫ్యాన్స్‌కు షాకింగ్ న్యూస్..

క్రికెట్ అభిమానులకు షాకింగ్ న్యూస్. టీమిండియా స్టార్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్ టెస్ట్ క్రికెట్ నుంచి తాత్కాలికంగా విరామం తీసుకోవాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు అతను బీసీసీఐని కోరినట్లు వార్తలు వస్తున్నాయి. అయితే దీనిపై బీసీసీఐ నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. కానీ, ఈ వార్త నిజమైతే, భారత టెస్ట్ జట్టుకు ఇది ఒక ఎదురుదెబ్బ అని చెప్పవచ్చు.

ఎందుకీ నిర్ణయం?

అయ్యర్ టెస్ట్ క్రికెట్ నుంచి విరామం తీసుకోవాలని ఎందుకు కోరుకుంటున్నాడనే దానిపై స్పష్టమైన కారణాలు లేవు. కానీ, గత కొంత కాలంగా అతని ఫామ్ సరిగా లేకపోవడం, తరచుగా గాయాల బారిన పడడం ఈ నిర్ణయానికి కారణాలు కావచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు. ముఖ్యంగా అతని వెన్నునొప్పి సమస్యలు అతడిని టెస్ట్ ఫార్మాట్ నుంచి దూరం చేసి ఉండొచ్చు.

కెరీర్‌పై ప్రభావం?

గతంలో కూడా గాయాల కారణంగా అయ్యర్ జట్టుకు దూరమయ్యాడు. ఆ సమయంలో బీసీసీఐ సెంట్రల్ కాంట్రాక్ట్ కూడా కోల్పోయాడు. కానీ ఇటీవల ఐపీఎల్‌లో పంజాబ్ కింగ్స్‌కు కెప్టెన్‌గా, బ్యాటర్‌గా అద్భుతంగా రాణించి జట్టును ఫైనల్‌కు చేర్చాడు. ఈ ప్రదర్శనతో తిరిగి ఫామ్‌లోకి వచ్చాడు. అయితే, ఐపీఎల్‌లో ఆడిన తర్వాత ఆసియా కప్, వెస్టిండీస్‌తో జరిగే టెస్ట్ సిరీస్‌లకు కూడా అతనికి జట్టులో చోటు దక్కలేదు. దీంతో శ్రేయాన్ అయ్యర్ భవిష్యత్తుపై అభిమానులు ఆందోళన చెందుతున్నారుభవిష్యత్తుపై సందేహాలు..

అయ్యర్ టెస్ట్ క్రికెట్ నుంచి విరామం తీసుకోవాలనుకుంటున్న విషయం నిజమైతే, అది అతని కెరీర్‌కు ఒక పెద్ద మలుపు కావొచ్చు. ముఖ్యంగా యశస్వి జైస్వాల్, శుభ్‌మన్ గిల్ లాంటి యువ ఆటగాళ్లు టెస్ట్ జట్టులో తమ స్థానాన్ని పదిలం చేసుకుంటున్న సమయంలో శ్రేయస్ అయ్యర్‌కు ఈ విరామం మరిన్ని సవాళ్లను ఎదుర్కోవడానికి దారితీయవచ్చు. ఐపీఎల్‌లో కెప్టెన్‌గా, బ్యాటర్‌గా అద్భుతంగా రాణించినప్పటికీ, అతను తిరిగి టెస్ట్ ఫార్మాట్‌లో జట్టులోకి రావాలంటే కష్టపడాల్సిన అవసరం ఉంది. అయితే, అయ్యర్‌లాంటి అనుభవజ్ఞుడైన ఆటగాడు పూర్తి ఫిట్‌నెస్‌తో తిరిగి వస్తే భారత జట్టుకు మరింత బలం చేకూరడం ఖాయం.



Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..